


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499


**చితక్కొట్టిన కోహ్లీ, పడిక్కల్ -గుజరాత్‌కు తప్పని ఓటమి**




సంపుటి : 14 సంచిక : 119 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 29-04-2026 పేజీలు :12 వెల :03/-


## తప్పని పడిగాపులు



పది రోజుల నుంచి పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా పెట్రోలు, డీజిల్ కోసం వాహనదా రులు అష్టకష్టాలు పడుతున్నారు. ఏ బంకులో చూసినా నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. డోన్‌లో బంకును తనిఖీ చేస్తున్న అధికారులు పెట్రోలు, డీజిల్ కోసం వాహనదారుల తిప్పలు.పది రోజుల నుంచి పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా పెట్రోలు, డీజిల్ కోసం వాహనదా రులు అష్టకష్టాలు పడుతున్నారు. ఏ బంకులో చూసినా నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని బంకుల్లో అరకొరగా సరఫరా అవుతుండటంతో వాహనాలు బారుదీరాయి. డీజిల్ దొరక్కపోవడంతో పరిశ్రమలు, వ్యవసాయ రంగం కుంటుపడే ప్రమాదం కనిపిస్తోంది.

## ఎర్ర స్మగ్లింగ్‌కు హాలిడే



తిరుపతి(కపిలతీర్థం)/అన్నమయ్య, ఏప్రిల్ 28: కొన్నాళ్లుగా శేషాచల కొండల్లో ఎర్రచందనం కూలీలు కనిపించడంలేదు. దీంతో ఎర్రచందనం అక్రమ రవాణా తగ్గింది. ముఖ్యంగా ఎర్రచందనం వృక్షాలను నరకడానికి తమిళనాడు నుంచి కూలీల రాక తగ్గిపోవడానికి అక్కడ జరిగిన ఎన్నికల సందడే కారణంగా అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వీరి సేవలను పార్టీలు వినియోగించుకోవడం ఒక కారణమైతే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ ఆపి పోలీసులు తనిఖీ చేస్తుండడం మరో కారణమంటున్నారు.

## రీ సర్వేలో ఎలాంటి తప్పులు ఉండొద్దు



నిండ్ర, ఏప్రిల్ 28: భూముల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలని, ఎలాంటి తప్పులు ఉండకూడదని కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం నిండ్ర ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 97 అర్జీలు అందాయి. వాటిని 14 రోజుల్లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు కలెక్టరేట్‌కు పలు సమస్యలపై ప్రజలు సుమారు 100 వినతులు ఇస్తున్నారని, వాటిని తగ్గించడానికి మండలస్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## విలీన గ్రామాలతోనే మున్సిపోల్స్



జిల్లాలో నాలుగు మునిసిపాలిటీల్లో విలీన గ్రామాల సమస్యతో ఎన్నికలు నిర్వహించ లేదు. ఇక్కడ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గత ప్రభుత్వం చేపట్టిన విలీన ప్రక్రియ సక్రమంగా లేదంటూ కొందరు కోర్టుకు వెళ్లడతంతో స్టే విధించంది. విలీన గ్రామాలతో కలిపి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది.ఇప్పటికే పంచాయతీల్లో ఓటర్ల జాబితాను ప్రచురించారు. దాంతోనే ఎన్నికలు నిర్వహించ నున్నారు.అదేక్రమంలో మున్సిపాలిటీల్లోనూ ఎన్నికల కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది, ప్రస్తుతమున్న వార్డులను పెంచింది. జిల్లాలో నర్సాపురం మున్సిపాలిటీ, ఆకివీడు నగర పంచాయతీలకు మాత్రమే వార్డులను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

## పెట్రోల్, డీజిల్ పెంపు లేదు -కేంద్రం

న్యూఢిల్లీ: పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఇది శుభవార్త. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి పెరగింది.



## సీఎం చంద్రబాబును చూసే ఏపీకి పెట్టుబడులు -మంత్రి పార్ధ సారథి

పెట్రోల్, డీజిల్ సమస్యపై వైసీపీ భయాందోళన పరిస్థితులు సృష్టిస్తోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కె.పార్ధసారథి మండిపడ్డారు. మధ్యాహ్నం మూడు గంటలకల్లా రాష్ట్రంలో కొరత ఉన్న 75 శాతం బంకుల్లో ఆయిల్ సరఫరా చేశామన్నారు. బుధవారానికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్యలపై కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడులో మంత్రి కొలుసు పార్ధసారథి స్పందించారు. అంతర్జాతీయ గూగుల్ సంస్థ విశాఖపట్నంలో శంకుస్థాపన జరుగుతున్న వేళ.. అది చూసి ఓర్వలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు వైసీపీ శాయశక్తులా కృషి చేస్తోందని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏం పరిశ్రమలు తెస్తున్నారంటూ వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారని మంత్రి పార్ధసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు పలు పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగాయని.. ఇవన్నీ కనిపించడం లేదా? అంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా మంత్రి చురకలంటించారు.




## గవర్నర్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 28: స్వల్ప అస్వస్థత కారణంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విషయం తెలిసిందే. దీంతో లోక్ భవన్‌కు చేరుకున్న సీఎం.. గవర్నర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోక్ భవన్‌కు వెళ్లారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో సీఎం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. స్వల్ప అస్వస్థత కారణంగా గవర్నర్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విషయం తెలిసిందే. దీంతో లోక్ భవన్‌కు చేరుకున్న సీఎం.. గవర్నర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఉదయం కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరారు గవర్నర్. వైద్య పరీక్షల్లో కిడ్నీలో రాళ్లు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు.. శస్త్రచికిత్స ద్వారా వాటిని తొలగించాలని సూచించారు.



## ఇంధనం కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష

### - రంగంలోకి యంత్రాంగం



పెట్రోల్ బంకుల వద్ద నెలకొన్న రద్దీని తగ్గించి, సరఫరాను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు పడుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు.పెట్రోల్ బంకుల వద్ద నెలకొన్న రద్దీని తగ్గించి, సరఫరాను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

## శబరిమల కేసులో కీలక మలుపు

### - సుప్రీం కోర్టులో వాడీవేడిగా వాదనలు



శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది.

# ఈర్నపాడులో ట్యాంకు కూల్చేశారోచ్

**పల్లె వెలుగు వార్తకు స్పందన**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28:**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలోని ట్యాంకును మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కూల్చివేశారు. గత 15 సంవత్సరాలుగా గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉన్న కారణంగా శిథిలావస్థకు చేరుకుంది. దీనితో బ్యాంకు పిల్లర్స్ కూడా బాగా దెబ్బతిన్నాయి. జనావాసం ప్రాంతంలో ట్యాంకు ఉండటంవల్ల ఎప్పుడు కూలిపోతుందోనని గ్రామ ప్రజలు ఆందోళనతో కాలం గడిపారు. ట్యాంకు శిథిలావస్థకు చేరిన విషయాన్ని, ఈనెల 13న ఈ ట్యాంకు కూల్చివేసి పుణ్యం కట్టుకోండి అంటూ పల్లె వెలుగులో వార్త ప్రచురించడం జరిగింది. ఇదే విషయాన్ని పలుమార్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి పల్లె వెలుగు విలేకరి తీసుకొని పోవడం జరిగింది. ప్రోక్లైన్ డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో ట్యాంకు కూల్చివేతకు ఆటంకం ఏర్పడింది. మంగళవారం ఈర్నపాడు గ్రామానికి ప్రోక్ లైనర్ ను రప్పించి ఓవర్ హెడ్ ట్యాంకును కూల్చివేశారు. ఈ విషయంపై స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనరసింహకు, పల్లె వెలుగు దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్యాంకును కూల్చి వేసే సమయంలో ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, ఇన్చార్జి కార్యదర్శి సుబ్బారావు ఇక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు.

# గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం




**దొర్నిపాడు ఏప్రిల్ 28 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడు శాఖ గ్రంథాలయం నందు ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వతేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాల అధికారిని అఖిల బేగం తెలిపారు, ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మంగళవారం మొదటి రోజు కథలు, రచయితల సందేశాలను గురించి విద్యార్థులకు వివరించామన్నారు, సమ్మర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ,వేసవిలో పిల్లలు బయట తిరుగుకుండా చదువుపై దృష్టిని మరల్చేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పెద్దలు పాఠకులు పాల్గొన్నారు.

# తొలకరిలో నవధాన్యాల సాగు ఎంతో మేలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28:**

తొలకరి ఆరంభంలో ఈ దిశగా విస్తరణ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ అన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్కే, ఏపీ సీఎఎన్ ఎఫ్ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ నవధాన్యాల సాగు వల్ల నేల సాలవంతమై ప్రధాన పంటలకు అవసరమైన పోషకాలు లభిస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని, దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని రైతులకు కూడా కట్టెలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ దిశగా రైతులు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఆధునిక విధానాలు తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం క్షేత్రస్థాయిలో రామసుబ్బారెడ్డి అనే రైతు సాగుచేసిన పిఎండిఎస్ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ సిబ్బంది లక్ష్మయ్య, సాయి హిమబిందు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది చక్రి,మధు, రామకృష్ణ,సుహాసిని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వరయ్య, శివకుమార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన దారులకు అవగాహన సదస్సు

**ఈ-చలానాల చెల్లింపుపై సీఐ కౌన్సిలింగ్.. వీడియోల ద్వారా అవగాహన**

**(పల్లె వెలుగు) కర్నూలు బ్యూరో**



నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ పట్టుబడిన వాహనదారులకు స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. 'ట్రాఫిక్ మిత్ర' కార్యక్రమంలో భాగంగా వాహనదారుల్లో మార్పు తీసుకువచ్చేందుకు ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించడం వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను వివరించే పలు వీడియో క్లిప్పింగులను వాహనదారులకు ప్రదర్శించారు. హెల్మెట్ ధరించకపోవడం, అతి వేగం, మరియు సిగ్నల్ జంపింగ్ వల్ల ప్రాణాలు ఏ విధంగా ప్రమాదంలో పడతాయో ఈ వీడియోల ద్వారా వివరించారు. ఈ-గవర్నెన్స్ ద్వారా చలానాల రికవరీ: పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలానాలను వెంటనే చెల్లించాలని సీఐ ఆదేశించారు. ఈ-గవర్నెన్స్ విధానం ద్వారా పారదర్శకంగా చలానాల రికవరీ ప్రక్రియ కొనసాగుతోందని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చలానాలను వాహనదారులు స్వచ్ఛందంగా చెల్లించి పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేవలం జరిమానాలే కాకుండా, చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ మిత్ర సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# మనోజ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





**హత్యకు గురైన యువకుడి తల్లి దండ్రులకు ధైర్యం చెప్పిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఇటీవల దారుణ హత్యకు గురైన వడ్డే మనోజ్ కుటుంబాన్ని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ నెల 23వ తేదీన మనోజ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు ఉయ్యాలవాడ గ్రామానికి చేరుకున్న ఆమె, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుత్రశోకంతో ఉన్న మనోజ్ తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. నిండు నూరేళ్లు బతకాల్సిన యువకుడు ఇలా అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని భరోసా ఇచ్చారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడేది లేదని, ఈ హత్యకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు 'మాక్ డ్రిల్'తో సన్నద్ధం కావాలి







**30న రాష్ట్రవ్యాప్తంగా విపత్తు నిర్వహణపై ప్రత్యేక కసరత్తు**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఎం.డి ప్రఖర్ జైన్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆకస్మికంగా సంభవించే ప్రమాదాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు తీసుకునే చర్యలు అత్యంత పటిష్టంగా ఉండాలని రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఎం.డి ప్రఖర్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించనున్న 'మాక్ డ్రిల్' (నమూనా విపత్తు నిర్వహణ) సన్నాహాలపై మంగళవారం ఆయన విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వేగవంతమైన స్పందన - పకడ్బందీ ఏర్పాట్లు: ఈ సందర్భంగా ఎం.డి మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సమాచార వ్యవస్థ వేగంగా కదలాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ మరియు కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రతను ముందే అంచనా వేయాలన్నారు. ఘటనా స్థలంలో అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్సులు, స్ట్రెచర్లు, ఫోమ్ మరియు అనుభవం ఉన్న వైద్యులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎం.డి సూచించిన కీలక అంశాలు: వైద్య సదుపాయం: గాయపడిన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించేందుకు మొబైల్ షెల్టర్లు ఏర్పాటు చేయాలి. మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలి. టెక్నాలజీ వినియోగం: ప్రమాద తీవ్రతను అంచనా వేయడానికి జి.ఐ.ఎస్ మరియు సైట్ మ్యాప్‌లను అందుబాటులో ఉంచుకోవాలి. సమన్వయం: పరిశ్రమలోని ఉద్యోగుల సంఖ్యను బట్టి జోన్లుగా విభజించి సహాయక చర్యలు చేపట్టాలి. అవసరమైతే ట్రాఫిక్ మళ్లించి బాధితులకు మార్గం సుగమం చేయాలి. పోలీసుల పాత్ర: ఈ ప్రక్రియలో స్థానిక పోలీసులు చురుగ్గా పాల్గొని శాంతిభద్రతలను పర్యవేక్షించాలని కోరారు. అనంతరం నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రిటైర్డ్ కమాండెంట్ ఆదిత్య కుమార్ మాట్లాడుతూ.. సమిష్టి కృషితోనే విపత్తుల తీవ్రతను తగ్గించగలమని, చాకచక్యంగా వ్యవహరించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) చిరంజీవి, ఫ్యాక్టరీల జిల్లా ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ కామేశ్వర్ రావు మరియు వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రీ-సర్వేలో పారదర్శకతే ముఖ్యం: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



రైతులకు ముందస్తు నోటీసులు తప్పనిసరి.. నన్నూరులో రీ-సర్వే పనుల పరిశీలన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లాలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జరుగుతున్న ఐదవ దశ రీ-సర్వే పనులను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని సుమారు 10,542 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. రోవర్ సాంకేతికత వినియోగం, పొలం సరిహద్దుల నిర్ధారణ మరియు భూ రికార్డుల సమీక్ష అంశాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ముందస్తు నోటీసులు: రీ-సర్వే నిర్వహించే ముందు ప్రతి రైతుకు వ్యక్తిగతంగా ముందస్తు నోటీసులు అందజేయడం తప్పనిసరి. రైతుల భాగస్వామ్యం, అవగాహనతోనే ఈ ప్రక్రియ విజయవంతమవుతుంది. సాంకేతిక ఖచ్చితత్వం: సరిహద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సమయపాలన పాటిస్తూ పనులను పూర్తి చేయాలి. భూసార రక్షణ: వేసవిలో భూములను ఖాళీగా ఉంచకుండా పీఎండీఎస్ (ప్రీవీణా) పద్ధతిలో వివిధ రకాల పంటలు సాగు చేసి భూమి సారవంతాన్ని పెంచుకోవాలని రైతులను కోరారు. రీ-సర్వే పూర్తి కావడం వల్ల భూ వివాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా రైతుల హక్కులకు పూర్తి రక్షణ లభిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, సర్వే శాఖ ఏడీ మురళీకృష్ణ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాలు రాస్తే హత్యలు చేస్తారా

- ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య దారుణం
- శ్రీ గంధం స్మగ్లర్లను వెంటనే అరెస్ట్ చేయాలి
- జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఏప్రిల్ 29న జరిగే ఆందోళనలను జయప్రదం చేయండి
- ఏపీయూడబ్ల్యూజే పిలుపు

**కర్నూలు బ్యూరో. ఏప్రిల్ 28 (పల్లె వెలుగు ):**

చిత్తూరు జిల్లా, వీ కోట ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య బాధాకరమని, హత్య చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ఏపేయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీకొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వీ సుబ్బయ్య, కే నాగరాజు, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణా రెడ్డి, మధు సుధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ, అవినాష్, వెంకటేష్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు మధు, చిరంజీవి, ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీ, జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహల్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియా తో మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారన్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేయాలని, హత్య చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టులపై హత్యలు, దాడులు మాత్రం ఆగడం లేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి హత్య కు నిరసిస్తూ.. ఏప్రిల్ 29(బుధవారం)న కర్నూలు జిల్లా వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలో మండల, తాలూకా కేంద్రాల్లో ఉన్న జర్నలిస్టులంతా పాల్గొని ఈ హత్యను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు .

# కలెక్టర్ జి. రాజకుమారి ఆమోదంతో అబ్బిపురంలో కాలువ పునరుద్ధరణకు శ్రీకారం







విజయగాథ - నంద్యాల జిల్లా

అబ్బిపురం గ్రామం, మహానంది మండలం

జలధార జలహారతి కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం

జలధారజలహారతి కింద సాగునీటి సదుపాయాలకు బలమైన అడుగు

పూర్తయితే 94 ఎకరాలకు నీరు రైతుల పొలాలు పచ్చదనం వైపు

**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 28 (పల్లె వెలుగు ):**

మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామంలో "జలధార – జలహారతి" కార్యక్రమం కింద ఉప కాలువ (సబ్ మైనార్ కెనాల్) పునరుద్ధరణ పనులు వారం రోజుల క్రితం ప్రారంభమయ్యాయి.సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కాలువను పునరుద్ధరించాలనే రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఈ పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్ , ఈ కాలువ పునరుద్ధరణ అత్యవసరమని భావించి వెంటనే చర్యలు తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించారు. ఈ చర్యలతో గ్రామ రైతుల్లో నమ్మకం పెరిగి, త్వరలోనే తమ పొలాలకు నీరు అందుతుందనే ఆశాభావం నెలకొంది. మందా రామకృష్ణ పొలం నుండి ఈర్ణ సునిత పొలం వరకు సాగుతున్న ఈ పనులు రూ. 2,31,966 వ్యయంతో చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 730 మ్యాండేస్ ఉపాధి కల్పించబడుతోంది. పనులు పూర్తయిన తర్వాత తెలుగుగంగ కాలువ 9వ బ్లాక్ నుండి నీరు సాఫీగా ఈ కాలువలో ప్రవహించేలా చర్యలు చేపడుతున్నారు.ఈ కాలువ ద్వారా ముందుగా బుక్కాపురం గ్రామంలోని బొల్లవానికుంటకు నీరు చేరి, అక్కడి నుండి నంద్యాల మండలం ఎ. కోడూరు గ్రామం వరకు సాగునీరు అందనుంది. సుమారు 5 ఎకరాల విస్తీర్ణం గల బొల్లవానికుంట కూడా నిండిపోవడం వల్ల పరిసర ప్రాంతాలకు అదనపు ప్రయోజనం కలుగనుంది. ఈ పనులు పూర్తయితే దాదాపు 32 మంది రైతులకు చెందిన 94 ఎకరాల భూమికి సాగునీరు అందుతుంది. ఇప్పటి వరకు వర్షాలపై ఆధారపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఇది గొప్ప ఊరటనివ్వనుంది. కాలువలో నీరు ప్రవహించడం ప్రారంభమైతే, రైతుల పొలాలు పచ్చగా కళకళలాడుతూ మంచి దిగుబడులు అందించనున్నాయి.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముందుచూపు, సమయోచిత నిర్ణయం వల్ల ఈ పనులు ప్రారంభమవడం గ్రామాభివృద్ధికి కీలకంగా మారింది. "జలధార – జలహారతి" కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరులు మెరుగుపడుతూ రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయి.అబ్బిపురం గ్రామానికి చెందిన రైతు పాలుస్వామి మాట్లాడుతూ, తమ గ్రామంలో చేపడుతున్న తెలుగు గంగ కాలువ పూడికతీత పనులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా 9వ బ్లాక్ పరిధిలో జరుగుతున్న ఈ పనుల వల్ల వర్షపు నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సజావుగా కాలువ గుండా ప్రవహించి 'గొల్లవాని కుంట'లో చేరుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో సాగులో ఉన్న పంటలకు నీటి ముంపు ప్రమాదం తగ్గి, రైతులకు భద్రత కలుగుతోందని అన్నారు. అలాగే ఈ పనుల ద్వారా గ్రామంలోని కూలీలకు ఉపాధి అవకాశాలు కలగడం ఆనందకరమని, గత పది రోజులుగా పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. మొత్తంగా, ఈ పూడికతీత పనులు గ్రామ వ్యవసాయానికి రక్షణగా నిలిచేలా ఉండటమే కాకుండా, గ్రామ ప్రజలకు ఆర్థికంగా కూడా మేలు చేస్తున్నాయని పాలు స్వామి అభిప్రాయపడ్డారు.

# జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్య హేయం

సిపిఐ నంద్యాల జిల్లా సమితి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



చిత్తూరు జిల్లా వి. కోటలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని దుండగులు దారుణంగా హత్య చేయడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ నంద్యాల జిల్లా సమితి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ క్రూరమైన చర్యను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి రోజూలాగే ఉదయం వాకింగ్‌కు వెళ్లిన సమయంలో, ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో వెంటాడి కిరాతకంగా నరికి చంపడం సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులపై ఇలాంటి భౌతిక దాడులు జరగడం పత్రికా స్వేచ్ఛను అణచివేయడమేనని వారు మండిపడ్డారు. ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రౌడీ షీటర్ తమీమ్‌తో పాటు, ఈ ఘటన వెనుక ఉన్న వారందరినీ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల రక్షణ ప్రశ్నార్థకంగా మారిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. విధి నిర్వహణలో ఉన్న విలేఖరులకు భద్రత కల్పించడంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి దారుణాలకు పాల్పడే శక్తులను ఇనుప పాదంతో అణచివేయాలని రంగనాయుడు, బాబా ఫకృద్దీన్ డిమాండ్ చేశారు.

# కొత్తూరు సుబ్బరాయునికి "వెండి గంట" విరాళం

ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

**పల్లె వెలుగు పాణ్యం.**



ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వెండి గంట విరాళంగా మంగళవారం భక్తులు సమర్పించారని ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. వెలుగోడు మండలానికి చెందిన పలస రాము వారి ధర్మపత్ని పలస ప్రత్యూష కుటుంబ సభ్యులు, వారికి స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 30 తులాలు సుమారు 72,000-/ వేలు విలువగల "వెండి గంటను" విరాళంగా సమర్పించారు, వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శేష వస్త్రములతో ఘనంగా సన్మానించి ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణస్వామి, ఆలయ సిబ్బంది మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల సమస్యకు పరిష్కారం

**హొళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 28**



మండల పరిధిలోని గజ్జెహళ్లి గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని మహిళల మరుగుదొడ్ల చుట్టూ పెరిగిన ముళ్ల కంపను తొలగించి పరిశుభ్రతను మెరుగుపరిచారు. ఈ పనిని చేపట్టిన పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్ల నబీరాసుల్‌కు గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య వల్ల మహిళలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా మరుగుదొడ్లు ఉపయోగించే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి పనులు కొనసాగించాలని మహిళలు కోరారు.

# పాక్ ప్రధాని కుమార్తెకు ముందస్తు బెయిల్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**



ఇస్లామాబాద్: భారీ అవినీతి, మనీలాండరింగ్ కేసులో పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ కుమార్తె రబియా ఇమ్రాన్, ఆమె భర్త ఇమ్రాన్ యూసఫ్‌లకు లాహోర్ ప్రత్యేక కోర్టు మంగళవారం నాడు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. భార్యాభర్తలిద్దరినీ మే 7వ తేదీ వరకు అరెస్టు చేయవద్దని ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి అష్ఫాక్ అహ్మద్ వారికి మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు 2022లో యూకే వెళ్లిపోయిన ఈ దంపతులు నేడు తమ న్యాయవాదితో కలిసి వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరయ్యారు.

# జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య

పోరు మామిళ్లలో జర్నలిస్టుల నిరసన, ప్రత్యేక రక్షణ చట్టం డిమాండ్



పోరుమామిళ్ల ఏప్రిల్ 28, ( పల్లె వెలుగు)

చిత్తూరు జిల్లాకు చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డిని గుర్తు తెలియని దుండగులు మంగళవారం ఉదయం అతికిరాతకంగా హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ దారుణాన్ని ఖండిస్తూ మంగళవారం కడప జిల్లా పోరుమామిళ్లలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.స్థానిక గాంధీబొమ్మ నుంచి పోలీస్ స్టేషన్ వరకు జర్నలిస్టుల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. “జర్నలిస్టుల హత్యలు ఆపండి“, “వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడండి“, “నిందితులను కఠినంగా శిక్షించండి“ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హేమ సుందర్రావును కలిసి వినతిపత్రం అందజేశారు. హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, వారిపై హత్యానేరంతో పాటు కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దర్యాప్తును వేగవంతం చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరుసగా జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మమ్మల్ని టార్గెట్ చేసి అతి కిరాతకంగా చంపేస్తుంటే ప్రభుత్వాలు ప్రేక్షకపాత్ర వహించడం సరికాదు“ అని మండిపడ్డారు. జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు పూర్తి స్థాయి భద్రత కల్పించాలని, దాడులకు పాల్పడే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి మృతికి సంతాపంగా జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం పై రెండు రోజుల శిక్షణ

దొర్నిపాడు ఏప్రిల్ 28 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయ సిబ్బంది మరియు ఇూజచీఖీ సిబ్బందికి రెండు రోజులు శిక్షణ ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి రోజు శిక్షణా కార్యక్రమం లో భాగంగా ద్రవ జీవామృతం తయారీ విధానం , వాడు విధానం మరియు ఉపయోగాలు తెలియజేశారు. అలాగే చాకరాజువేముల గ్రామం లో శివ అనే రైతు అవలంబిస్తున్న మోడల్ పొలాన్ని సందర్శించి రైతు పాటించే విధానాలను తెలుసుకున్నారు. అలాగే సీడ్ పెల్లెటైజేషన్ చేయు విధానం మరియు వాటి లాభాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొర్నిపాడు మండల సేంద్రీయ వ్యవసాయ ఇంచార్జి సుబ్బారాయుడు గారు,మండలంలోని వ్యవసాయ సిబ్బంది మరియు సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన కర్నూలు నగరపాలక కమిషనర్





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చల్లా ఓబులేసు మంగళవారం కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు నగరాభివృద్ధి, ప్రాధాన్యత పనులపై చర్చించారు.

# ఉపాధి లేక కూలీల ఆకలి కేకలు

పీడీకి వినతిపత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక, రైతు సంఘం నాయకులు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు అటకెక్కడంతో కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. చింతలాయపల్లి, మదనంతపురం, ఎస్.చెన్నంపల్లి, రాఘవరాజుపల్లి గ్రామాల్లో సుమారు 400 మందికి పైగా కూలీలు పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మంగళవారం జిల్లా పీడీ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి కాలం సగభాగం గడిచినా కొలిమిగుండ్ల మండలంలో ఉపాధి పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గత రెండు నెలలుగా ‘రేపు–మాపు‘ అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టిన దాఖలాలు లేవన్నారు. మే నెల ముగిస్తే వర్షాలు ప్రారంభమై వ్యవసాయ పనులు మొదలవుతాయని, అప్పుడు ఉపాధి పనులు నిలిచిపోతాయని కూలీలు ఆవేదన చెందుతున్నట్లు పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రతి కార్డుదారునికి 125 రోజుల పని దినాలు కల్పించాల్సి ఉండగా, అధికారుల



ఉదాసీనత వల్ల కూలీల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని వారు విమర్శించారు. మహిళా కూలీలు ఇతర పనులు లేక ఇళ్ల వద్దనే ఖాళీగా ఉంటున్నారని, తక్షణమే ఈ నాలుగు గ్రామాల్లో ఉపాధి పనులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీడీకి అందజేసిన వినతి పత్రంలో, వారం రోజుల్లోగా పనులు ప్రారంభించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# చాంద్ బాడ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించి ఫ్రూట్స్ పంపిణీ చేసిన జోయా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మరియు ఎస్ డి పి ఐ నాయకులు





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని 11 వార్డు చాంద్ బడా పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ జోయా హెల్పింగ్ హాండ్స్ మరియు ఎస్ డి పి ఐ నాయకుల ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు అల్పాహారం (టిఫిన్) ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు షేక్ కరీముల్లా మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు వారి సేవలకు గౌరవ సూచకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వార్డు పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి శాలువాలు కప్పి, ఫ్రూట్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ,పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. వారి కృషి వల్లే మనం ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. అందుకే పారిశుద్ధ్య కార్మికులను ఆరోగ్య రక్షకులుగా, నిశ్శబ్ద సేవకులుగా అభివర్ణించడం జరిగిందని తెలియజేశారు వార్డు ప్రజలు కూడా మీ ఇంట్లో నుండి వచ్చే చెత్తాచెదారాన్ని ఇక్కడ అంటే అక్కడ వేయకుండా మురికి కాలువలలో వేయకుండా ఒక సంచిలో లేదా డబ్బాలో వేసి పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని మనం కూడా మన వార్డుని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతగా నడవాలని పారిశుద్ధ కార్మికులు కూడా మనవలె మనుషులే అని గుర్తించాలని పారిశుద్ధ కార్మికులకు కూడా అపరిశుభ్రమైన చెత్తాచెదారం తొలగించే సమయంలో మరియు మురికి కాలువలలో దిగి కాలువలు శుభ్రం చేసే సమయంలో వారు కూడా అనారోగ్యనికి గురై వారు కూడా చర్మవ్యాధులు మరియు శ్వాసకోశ వ్యాధుల పాలవుతారని గుర్తించి మనం కూడా నిర్లక్ష్యం వహించకుండా మన వంతు సహాయ సహకారాలు పారిశుద్ధ కార్మికులకు అందించాలని వార్డు ప్రజలకు కోరారు. చివరగా, సమాజంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి, పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన 11 వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ జాస్మిన్ కి, శానిటేషన్ సెక్రటరీ నాగేంద్ర కి పారిశుద్ధ కార్మికుల మేస్త్రి నసీర్ కి మరియు పారిశుద్ధ్య కార్మికులందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోయా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఇస్మాయిల్, ఇస్రాత్, జరీనా, ఫైరోస్ పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో సమ్మర్ యోగా క్లాసులు ప్రారంభం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

మే ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 6:30 నుండి 7:30 వరకు సమ్మర్ యోగ క్లాసులు ప్రారంభమగునని నిర్వాహకులు శ్రీకండే ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ సందర్భంగా కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కునందలి ఆయుష్ యోగా కేంద్రం లో 10 సంవత్సరముల నుండి 15 సంవత్సరముల బాల బాలికలకు బాలల వ్యక్తిత్వ వికాస యోగా శిక్షణా తరగతులు ప్రారంభమవునని తెలిపారు. ఈ శిక్షణా కాలంలో బాల బాలికలకు చదువు, సంస్కారము, ఆటలు, పాటలు, కోలాటం మొదలగునవి నేర్పిస్తూ, పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ మరియు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతాయుతంగా ఎలా జీవించాలి, తల్లిదండ్రుల యెడ గురువులను ఎలా గౌరవించాలి, భారతదేశం యొక్క గొప్పతనాన్ని, గురు పరంపర విశిష్టతను, స్వాతంత్ర సమరయోధుల వీర గాధలను తెలుపుతూ, సూర్య నమస్కారములు, ఆసనములు, వ్యాయమములు, ప్రాణాయామం, క్రియలు, ధ్యానము నేర్పబడునని, పిల్లలకు ఈ శిక్షణా కాలం లో పండ్లు,పండ్ల రసాలు, పాలు , మజ్జిగ మరియు బిస్కట్లు యివ్వబడునని తెలిపారు .అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అనగా షుగర్, బీపీ, గ్యాస్ ట్రబుల్, అల్సర్, ఎస్డిటి, ఒబిసిటీ,



మలబద్ధకం,బ్యాక్ పెయిన్ వంటి సమస్యలతో బాధలు పడుతున్న వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తూ, ఉన్న జబ్బును తొలగించుకునేటందుకు భవిష్యత్తులో రాకుండా ఉండేటందుకు చక్కటి క్రియలు కూడా నేర్పబడును అని తెలియజేశారు .ఆహార నియమాలు, నీటి నియమాలు గురించి పూర్తి వివరంగా తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని శ్రీ ఖండే ఆనంద్ గురూజీ తెలియజేశారు. కావున ఆరోగ్యంగా ఉన్నప్పుడే అనారోగ్యం రాకుండా ఉండేటందుకు 10 శాతం ఆలోచిస్తే మనం సంపూర్ణ ఆరోగ్యం గా ఉండగలరు, కాబట్టి ఈ 15 రోజులు శిక్షణ కాలంలో మీకోసం ఒక గంట కేటాయించి 15 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు వయసున్న స్త్రీ పురుషులు అందరూ కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరుతూ, క్రింద కూర్చోలేని వారికి బల్లలు కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఒకటవ తేదీ మీ వెంట





వాటర్ బాటిల్, బెడ్ షీట్ లేదా యోగ మేట్, పెన్ను,నోట్బుక్ తీసుకొని ఐదు నిమిషాలు ముందుగా హాజరు కావాల్సిందిగా కోరారు. ఇంకనూ పూర్తి వివరములకు 99899 83673 లేదా 97040 19365 కు ఫోన్ చేసి సంప్రదించగలరని తెలియజేశారు.

# ఏపీలో పెట్రోల్ డీజిల్ సంక్షోభం -కృతిమ కొరత సృష్టిస్తున్న కూటమి నేతలు  వైసీపీ





**పల్లె వెలుగు  నంద్యాల జిల్లా బ్యూరో.**

దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్రోల్ డీజిల్ సంక్షోభం మొదలైంది ఇది కచ్చితంగా కూటమి నేతలు సృష్టిస్తున్న కృతిమ కొరత అని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నేడు నంద్యాల పట్టణం డేనియల్ పురం నయారా పెట్రోల్ బంక్ వద్ద మాజీ శాసనసభ్యులు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, .... నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్రోల్ డీజిల్ సంక్షోభం ఉండడం కూటమి నాయకులు వేసిన స్కెచ్ అని వారే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. గత కొద్దిరోజులుగా ఈ సమస్య మరింత తీవ్రమైందని అయినా కూటమి ప్రభుత్వంలో కనీసం చలనం కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో 4510 పెట్రోల్ బంకులు ఉండగా 70% వాటిలో నో స్టాక్ బోర్డులు పెట్టారని తెలిపారు. అక్క రాష్ట్రమైన తమిళనాడు కర్ణాటక తెలంగాణలలో ఎక్కడా పెట్రోల్ డీజిల్కు కొరతలేదని ఎటువంటి సరఫరాలో సంక్షోభం లేదని స్పష్టం చేశారు. పెట్రోల్ డీజిల్ కొరతపై వైఎస్ఆర్సిపి ఎంపీలు కేంద్ర మంత్రులను సంప్రదిస్తే సరఫరా లో ఎక్కడ లోటు లేదని పెట్రోల్ బంక్ లో నుంచి ఒక్క ఇండెంట్ కూడా పెండింగ్ లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు. అయితే ఇక్కడ పెట్రోల్ డీజిల్ కొరత ఎందుకు ఏర్పడింది అందుకు కారణం ఎవరు అన్నది కూటమి ప్రభుత్వ నేతలు చేర్చాల్సి ఉందన్నారు. ఆయుధాలు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతారు అన్న ప్రచారం జోరుగా సాగుతుందని దీనిని బట్టి డీలర్లు స్టాక్ ఉన్నా కూడా నో స్టాక్ బోర్డులను ఉంచుతున్నారని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ కొరత వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తుందని, ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నాబాబు చౌదరి, రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరీ శశికల రెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,అధికార ప్రతినిధి అనిల్అమృతరాజ్,మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారురవి కుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుటివి రమణ , జిల్లా సెక్రటరీ లు దేవనగర్ భాషా, శివ నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్, కలాం భాష,చింపింగ్ బాసిద్, మునయ్య,మేష చంద్రశేఖర్, వైసీపీ నాయకులు కిరణ్ కుమార్, రహంతుల్లా, సాయిరాం రెడ్డి, శ్రీరాములు, శంకర్ నాయక్, దండే సుధాకర్, గోపాల్ రెడ్డి,జలీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం -రైతుకు నష్టం





**బండి ఆత్మకూరు  పల్లె వెలుగు  ఏప్రిల్ 28 :**

అకాల వర్షం కారణంగా రైతులు ఆర్థిక నష్టాన్ని చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బండి ఆత్మకూరు మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం  రైతుల  పాలిట శాపముల మారింది. రెండు రోజుల క్రితమే చిన్నదేవ లాపురం గ్రామంలో  వరి ధాన్యాన్ని కోసి  ధాన్యాన్ని పొలాల్లో ఆరుబయట ఆరబోసుకున్నారు. ఊహించని రీతిలో అకాలంగా వర్షం కురియడంతో  ధాన్యంపై ప ట్టలు కప్పుకునేందుకు  పంట పొలాల్లోకి రైతులు పరుగులు తీశారు. అప్పటికే చాలా మంది రైతులకు సంబంధించిన దాన్యం తడిసిపోయాయి. కంచర్ల రంగయ్య, గోవిందు అనే రైతులకు సంబంధించిన 450 బస్తాలు  తడిసి ముద్ద అయిపోయాయి. ఎస్సీ కాలనీ చెందిన లాజర్, ఆంజనేయులు, రాగాలి దాసు,అబ్రహం, కడపటి సుధాకర్,మహేశ్వరమ్మ, శేఖర్, వెంకటరమణ ,విజయ్ లకు సంబంధించిన ధాన్యం కూడా తడిసి ముద్దయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో షుగర్ లెస్ ధాన్యం ధర బస్తా 1580 ఉండడంతో, అకాల వర్షం కారణంగా ధాన్యం తడిచిపోయాయని, ధాన్యాన్ని కొనేందుకు వ్యాపారస్తులు ముందుకు రాకపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నదేవలాపురం ప్రాంతంలో  దాదాపు 150 ఎకరాలు అకాల వర్షం కారణంగా నేలమట్టం అయిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకొని ధాన్యం కొనుగోలు అయ్యేలా చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. పిడుగులతో భీతిల్లిన ప్రజలు  బండి ఆత్మకూరు మండలంలో ఉరుమురు మెరుపులతో కురిసిన వర్షానికి ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఉరుములతో పాటు విపరీతంగా పిడుగు శబ్దాలు రావడంతో చిన్న పెద్ద తోపాటు, ప్రజలందరూ భయంతో వణికిపోయారు. చిన్నదేవలాపురం గ్రామంలో వరి పంట నేలమట్టం కాగా, అకాల వర్షం కారణంగా మొక్కజొన్న పంటలు కూడా బాగా దెబ్బతిని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎండ వేడిమికి, ఉక్క పోతతో తల్ల డిల్లిపోయిన ప్రజలకు  అకాల వర్షం కాస్త ఊరట కలిగించినప్పటికీ, రైతులను మాత్రం ఆర్థికంగా దెబ్బతీసింది.

# పదో తరగతి ఫలితాలు రేపు విడుదల

**మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాల ప్రకటన**

**5 లక్షలకు పైగా విద్యార్థుల ఉత్కంఠ**

**వాట్సాప్ ద్వారా ఫలితాల తెలుసుకునే సదుపాయం**

**హైదరాబాద్, ఏప్రిల్ 28**

తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులకు శుభవార్త. రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు రేపు విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు విద్యాశాఖ అధికారులు అధికారికంగా ఫలితాలను ప్రకటించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు




హాజరయ్యారు. ఏప్రిల్ 23 నాటికే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తయింది. ముందుగా మే మొదటి వారంలో ఫలితాలు ప్రకటించాలని భావించినప్పటికీ, గడువుకు ముందుగానే విడుదల చేయడం విశేషంగా మారింది. విద్యార్థులకు సులభతరం చేయడానికి ఈసారి కొత్త సాంకేతిక సదుపాయాన్ని ప్రవేశపెట్టారు. వాట్సాప్ ద్వారా ఫలితాలను తెలుసుకునే అవకాశం కల్పించారు. ఇప్పటికే హాల్‌టికెట్లను వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న విద్యార్థులకు ఫలితాల మెమో నేరుగా మొబైల్‌కు చేరనుంది. ఇంకా ఆ సదుపాయం వినియోగించుకోని విద్యార్థులు కూడా సులభంగా ఫలితాలను తెలుసుకోవచ్చు. ఇందుకోసం 80969 58096 నంబర్‌కు 'ఎఱ' అని సందేశం పంపాలి. ఆ తర్వాత ఎంపికను ఎంచుకుని, హాల్‌టికెట్ నంబర్ నమోదు చేస్తే ఫలితం వెంటనే ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఈ విధానం ద్వారా సర్వర్ల రద్దీ సమస్య లేకుండా వేగంగా ఫలితాలను పొందే అవకాశం ఉంది. విద్యార్థులు ఎక్కడ ఉన్నా సులభంగా తమ ఫలితాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఫలితాల ప్రకటనతో విద్యార్థుల ఉత్కంఠకు తెరపడనుంది. తదుపరి విద్యా అవకాశాలపై నిర్ణయాలు తీసుకునేందుకు ఇది కీలక దశగా నిలవనుంది.

## ప్రజలను పాలించిన రాజకీయ నాయకులారా ప్రజల గోడు పట్టదా




**ఆదోని (పల్లె వెలుగు) :**

ఆదోని జిల్లా కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో 164వ రోజు రిలే నిరాహార దీక్షలో, గాజుల రామాంజనేయులు, సుభాష్ చంద్రబోస్, కౌతాళం విశ్వనాథ్, బసాపురం మల్లయ్య, రామకృష్ణ కూర్చోవడం జరిగింది రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి జేఏసీ నాయకులు దాసరి గోవిందురాజులు, ఆదోని జిల్లా సాధన జేఏసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుమ్మల బాలస్వామి మాట్లాడుతూ మాజీ టిడిపి ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఎన్నో సంవత్సరాలుగ ఆదోనిని పాలించారు మరి పాలించిన మీకు ఆదోనిని జిల్లా చేసే బాధ్యత లేదా అని జేఏసీ ద్వారా అడుగుతున్నాం,అయ్యా మీనాక్షి నాయుడు ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నారు. మీ వంతుగా సీఎంతో ఆదోని జిల్లా చేస్తామని మీడియా ముఖంగా ఖచ్చితమైన హామీ ఇప్పించండి ఎందుకంటే ఇన్ని రోజులు ఆదోని ప్రజల దగ్గర ఎంతో ఆదరణ పొంద్యరు. మరి ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత మీ మీద ఉందని జిల్లా సాధన జేఏసీ ద్వారా గుర్తు చేస్తున్నాం, ఇకపోతే వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి మీరు కూడా ఆదోని ప్రజల నుండి ఎంతో ఆదరణ పొందినారు మరి వాళ్ళ కష్టం తీర్చి ఆదోని జిల్లా చేసే బాధ్యత మీదికదా ఈ మాట ఎందుకంటున్నామంటే గతంలో నంద్యాల జిల్లా చేసేటప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉండేది అప్పుడు మీరు ఖచ్చితంగా ఆదోని జిల్లా కావాలి అని అడిగి ఉంటే ఆదోని జిల్లా  వచ్చేదేమో ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు మీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుండి మీడియా ముఖంగా ఖచ్చితమైన హామీ ఇప్పించి ఆదోని ప్రజల రుణం తీర్చుకుంటారని ఆదోని జిల్లా సాధన జేఏసీ ద్వారా ఆశిస్తున్నాం అయ్యా ఆదోని జనసేన పార్టీ ఇన్చార్జ్ మల్లప్ప మీరు అధికారంలో లేనప్పుడు ఆదోని లో ప్రజలకు ఏ సమస్య వచ్చిన తోడుగా ఉన్నారు కదా మరి ఇప్పుడు పవన్ కళ్యాణ్ కూటమిలో భాగంగా ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు కదా మరి ఆదోని జిల్లా గురించి ఒక్క మాట మీడియా ముఖంగా ఖచ్చితమైన హామీ ఇప్పించి ఆదోని ప్రజల రుణం తీర్చుకుంటారని ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీ ద్వారా ఆశిస్తున్నాం ఈ కార్యక్రమంలో, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు పగడాల కోదండ,కుమార్, పిఎస్ వీరేష్, మాదాసు జగన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పుకార్ల వల్లే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ కొరత

**నూర్ అహ్మద్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి**




**ఆదోని  (పల్లె వెలుగు):**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలు చేయడానికి కొందరు వ్యక్తులు పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఆలూరు నూర్ అహ్మద్ ఆరోపించారు. ఈ పుకార్లతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని అవసరానికి మించి పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు వేలాది లీటర్ల పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసి బ్లాక్ చేసి బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కర్నాటకలో పెట్రోల్ డీజిల్ చాలా విరివిగా దొరుకుతుందని, దీని బట్టి ఇంధనం కొరత లేదని ఇది కొందరు పనిగట్టుకుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెడ్డపేరు తెచ్చేందుకు చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. కావున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారిని కార్డన్ సెర్చ్ చేసి మరీ పట్టుకుని వారిని శిక్షించాలని అదే విధంగా సోషల్ మీడియా మరియు ఇతర మాధ్యమాలలో పెట్రోల్ డీజిల్ కొరత ఉందని పుకార్లు సృష్టిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు.

# పిడుగుపాటుతో వానరం మృతి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28:**



బండి ఆత్మకూరు లో అకాలంగా కురిసిన వర్షాల కారణంగా పిడుగుపాటుతో వానరం మృతి చెందింది. బండి ఆత్మ కూరులో మఠంపేటలో హుస్సేన్ షావలి దర్గా వద్ద ఉన్న చెట్టుపై ఓ వానరం సేద తీరుతూ ఉంది. మంగళవారం రాత్రి అకాల వర్షాలతో పాటు పిడుగులు సంభవించడంతో చెట్టు పైనున్న వానరం పిడుగుపాటుతో బెదిరి 15 అడుగుల పైనుండి కిందపడి రక్త గాయాల పాలయింది. స్థానికులు వానరాన్ని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వానరం చివరికి మృతి చెందడంతో ఈ సంఘటన అందర్నీ కలచి వేసింది. పిడుగుపాటు కారణంగా చాలామంది గృహాలలో సీలింగ్ ఫ్యాన్లు, టేబుల్ ఫ్యాన్లు పనికి రాకుండా పోయాయి.

# ఓటర్ జాబితా ఖచ్చితత్వం కోసం సమగ్ర చర్యలు : కమిషనర్ చల్లా ఓబులేసు

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**బూత్ లెవెల్ వద్ద సమన్వయం పెంపు అవసరం**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఓటర్ జాబితా ఖచ్చితత్వం కోసం చేపడుతున్న సమగ్ర చర్యలకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. మంగళవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. డెమోగ్రాఫికల్ సెమిలర్ ఎంట్రీలను గుర్తించి తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయించడం, తప్పుల సవరణలు, తొలగింపుల కోసం ఫారం 6, 7, 8 లను సమర్థవంతంగా వినియోగించడం అత్యంత అవసరమన్నారు.ఎన్నికల సంఘం తరపున బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్, డిఎస్ఈ, ఫారం 6, 7, 8ల ప్రక్రియను నిర్వహిస్తున్నారని, ఈ ప్రక్రియలో బూత్ స్థాయిలో సమన్వయం పెంపు ద్వారా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయవచ్చన్నారు. ఎన్నికల శుద్ధి, పారదర్శకత మరియు ఖచ్చితత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు.అదేవిధంగా ఓటర్ నమోదు, సవరణలపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎస్ఈ రమణమూర్తి, సూపరింటెండెంట్ సుబ్బన్న, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్



**ఏప్రిల్ 28: పల్లె వెలుగు**

ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్న శివధర్ రెడ్డి సీవీ ఆనంద్‌ను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ హైదరాబాద్ సీపీగా పనిచేసిన సీవీ ఆనంద్ తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఈ నెల 30వ తేదీతో ఉద్యోగ విరమణ పొందనున్న నేపథ్యంలో, సీవీ ఆనంద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ డీజీపీగా అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను ఇటీవలే యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా ఉన్నారు. ఈ ముగ్గురిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం డీజీపీగా నియమించింది. సీవీ ఆనంద్ 1991 బ్యాచ్‌కు చెందిన అధికారి. ఆయన హైదరాబాద్ సీపీగా, ఏసీపీ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఇకపై ఆయన రాష్ట్ర పోలీస్ బాస్ గా నూతన బాధ్యతలు చేపడతారు.

# ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ కబడ్డీ పోటీలు







**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణంలోని పార్వతిపురం ఏరియా నందు శ్రీశ్రీ కాసిం తాత ఉరుసు సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా సాయి కబడ్డీ ఫ్రెండ్లీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంటును డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు లక్ష్మన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఫ్రెండ్లీ టోర్నమెంట్ క్రీడాకారులను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్, పట్టణ కార్యదర్శి వెంకటేషులు మాట్లాడుతూ యువ క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం టోర్నమెంట్ ఉద్దేశించి వీరు మాట్లాడుతూ నిత్యం విద్యార్థి, యువజన,నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ మరోపక్క యువకులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సంక్రాంతి పండుగలు, స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన విప్లవ వీర యువకిశోరాల వర్ధంతులు, జయంతులు సందర్భంగా ఇలాంటి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆదోని పట్టణంలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సరైన ఆట స్థలాలు లేకపోవడంతో చాలామంది యువత క్రీడలకు దూరం అవుతున్నారని వారు అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే క్రీడాకారుల పట్ల ప్రేమ చూపుతున్నట్లు రాజకీయ పార్టీల నాయకులు నటిస్తున్నారని వారు గుర్తు చేశారు. క్రీడల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని వారు అన్నారు. ఇలాంటి ఫ్రెండ్లీ టోర్నమెంట్ సందర్భంగా యువకులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ సమాజానికి తెలియజేసే పద్ధతుల్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి ఆటలు పోటీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ యువకులు ముని, వీరేష్, సతీష్, మహబూబ్, అజయ్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిక్కింలో పిల్లలతో ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని

**గ్యాంగ్‌టాక్‌లో సరదాగా గడిపిన మోదీ**

**యువతతో క్రీడల్లో పాల్గొని ఉత్సాహం**

**సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పంచుకున్న ప్రధాని**



**గ్యాంగ్‌టాక్, ఏప్రిల్ 28 పల్లె వెలుగు**

సిక్కిం పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్యాంగ్‌టాక్‌లో పిల్లలతో కలిసి ఫుట్‌బాల్ ఆడి ఆకట్టుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ ఉదయం ఆయన బాలబాలికలతో కలిసి మైదానంలోకి దిగారు. అమ్మాయిలు, అబ్బాయిలు సమానంగా పాల్గొనగా, ఆట ఉత్సాహభరితంగా సాగింది. పిల్లలతో కలిసి ఆటలో పాల్గొన్న మోదీ ఎంతో ఆనందంగా గడిపినట్లు తెలిపారు. ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా గోల్‌పోస్ట్ వద్ద నిలబడి గోల్ కొట్టేందుకు ప్రయత్నించిన దృశ్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంలో పిల్లలలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంచే సందేశాన్ని కూడా ఆయన అందించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు, వీడియోలను మోదీ తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్నారు. సిక్కింలో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడటం ఎంతో ప్రత్యేక అనుభవమని ఆయన పేర్కొన్నారు. యువతలో ఉన్న ఉత్సాహం, శక్తి తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని ప్రధాని సూచించారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని ఆయన ప్రోత్సహించారు. సిక్కిం పర్యటనలో భాగంగా స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని కూడా ఆయన తెలుసుకున్నారు. శక్తి తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని ప్రధాని సూచించారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని ఆయన ప్రోత్సహించారు. సిక్కిం పర్యటనలో భాగంగా స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకులు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇవ్వగలరని ఈ ఘటన మరోసారి నిరూపించింది.శక్తి తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని ప్రధాని సూచించారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని ఆయన ప్రోత్సహించారు. సిక్కిం పర్యటనలో భాగంగా స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకులు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇవ్వగలరని ఈ ఘటన మరోసారి నిరూపించింది.శక్తి తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని ప్రధాని సూచించారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని ఆయన ప్రోత్సహించారు. సిక్కిం పర్యటనలో భాగంగా స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకులు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇవ్వగలరని ఈ ఘటన మరోసారి నిరూపించింది.శక్తి తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని ప్రధాని సూచించారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని ఆయన ప్రోత్సహించారు. సిక్కిం పర్యటనలో భాగంగా స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకులు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇవ్వగలరని ఈ ఘటన మరోసారి నిరూపించింది.శక్తి తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని ప్రధాని సూచించారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని ఆయన ప్రోత్సహించారు. సిక్కిం పర్యటనలో భాగంగా స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకులు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇవ్వగలరని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# ప్రైవేట్ కాలేజీ కోసం రోడ్డు నిర్మాణం -సీఐడీ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 28: పల్లె వెలుగు**



కడప జిల్లా ప్రొద్దుటూరులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ ప్రైవేట్ కాలేజీ కోసం.. లే అవుట్‌లో ప్రభుత్వ నిధులతో రహదారి వేశారు. దీనిపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ.. సీఐడీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. ఈ అంశంపై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పైవిధంగా స్పందించింది. తమ అనుమతి లేకుండా రహదారి వేశారంటూ లే అవుట్‌లోని పలువురు భూ యజమానులు హైకోర్టును గతంలో ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపి నివేదిక అందించాలంటూ జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. రహదారి వేసే సమయంలో ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. కానీ ప్రైవేట్ భూముల్లో భూ సేకరణ చేయకుండానే ఈ రోడ్డు వేశారంటూ కోర్టుకు జిల్లా కలెక్టర్ నివేదిక అందజేశారు. రోడ్డు నిర్మాణం వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని కోర్టు స్పష్టం చేసింది. దీనికి ఆ సమయంలో ఉన్న అధికారులు, కౌన్సిల్ చైర్మన్‌తో పాటు సభ్యులు కారణమయ్యారని స్పష్టం చేసింది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సీఐడీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. 2021లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ లే అవుట్‌లో రహదారి నిర్మాణం జరిగినట్లు తెలుస్తోంది.

# ఎండల దెబ్బకు విద్యుత్తు వినియోగం రికార్డు స్థాయికి

**హీట్‌వేవ్ ప్రభావంతో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుదల**
**ఒక్క రోజులోనే గరిష్ట వినియోగం నమోదు**
**రానున్న రోజుల్లో మరింత పెరుగుదల సూచనలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (శ్రీకర ఉదయం) :**

దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ ప్రభావం కొనసాగుతోంది. ఎండలు తీవ్రంగా ఉండటంతో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. పగటి వేళల్లో వేడి తట్టుకోలేని స్థాయికి చేరుకోవడంతో ప్రజలు ఎయిర్ కండీషనర్లు, డెజర్ట్ కూలర్లు అధికంగా వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితి విద్యుత్తు వినియోగంపై కూడా స్పష్టంగా ప్రభావం చూపుతోంది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తు వినియోగం నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. విద్యుత్తు శాఖ గణాంకాల ప్రకారం ఏప్రిల్ 27న సుమారు 256 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగింది. వేసవి తీవ్రత పెరిగే కొద్దీ విద్యుత్తు అవసరం కూడా పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నెలలో విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా నెల రెండో భాగం నుంచి వినియోగం మరింతగా పెరిగింది. శుక్రవారం 252.07 గిగావాట్లు, శనివారం 256.11 గిగావాట్ల వినియోగం నమోదైనట్లు సమాచారం. అయితే ఆదివారం రోజు వినియోగం కొంత తగ్గి 238.15 గిగావాట్లకు చేరింది. ఆదివారం రోజున వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక యూనిట్లు సెలవు ఉండటంతో విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ధూళి తుఫానులు, వర్షాలు కురవడం కూడా వినియోగం తగ్గడానికి కారణమైంది. అయినప్పటికీ మొత్తం మీద విద్యుత్తు అవసరం అధికంగానే కొనసాగుతోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది వినియోగం మరింత ఎక్కువగా నమోదవుతోంది. 2025 జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ధూళి తుఫానులు, వర్షాలు కురవడం కూడా వినియోగం తగ్గడానికి కారణమైంది. అయినప్పటికీ మొత్తం మీద విద్యుత్తు అవసరం అధికంగానే కొనసాగుతోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది వినియోగం మరింత ఎక్కువగా నమోదవుతోంది. 2025



జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ధూళి తుఫానులు, వర్షాలు కురవడం కూడా వినియోగం తగ్గడానికి కారణమైంది. అయినప్పటికీ మొత్తం మీద విద్యుత్తు అవసరం అధికంగానే కొనసాగుతోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది వినియోగం మరింత ఎక్కువగా నమోదవుతోంది. 2025 జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ధూళి తుఫానులు, వర్షాలు కురవడం కూడా వినియోగం తగ్గడానికి కారణమైంది. అయినప్పటికీ మొత్తం మీద విద్యుత్తు అవసరం అధికంగానే కొనసాగుతోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది వినియోగం మరింత ఎక్కువగా నమోదవుతోంది. 2025 జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగించేందుకు విద్యుత్తు శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ధూళి తుఫానులు, వర్షాలు కురవడం కూడా వినియోగం తగ్గడానికి కారణమైంది. అయినప్పటికీ మొత్తం మీద విద్యుత్తు అవసరం అధికంగానే కొనసాగుతోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది వినియోగం మరింత ఎక్కువగా నమోదవుతోంది. 2025 జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగించేందుకు విద్యుత్తు శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. జూన్‌లో ఒక రోజు 242.77 గిగావాట్లు, 2024 మేలో 250 గిగావాట్లు, 2023 సెప్టెంబరులో 243.27 గిగావాట్ల వినియోగం నమోదైంది. ఈ గణాంకాలతో పోలిస్తే ప్రస్తుతం నమోదవుతున్న వినియోగం రికార్డు స్థాయికి చేరుతోంది. ఈ వేసవిలో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగం గరిష్టంగా 270 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సరఫరా అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ధూళి తుఫానులు, వర్షాలు కురవడం కూడా వినియోగం తగ్గడానికి కారణమైంది. అయినప్పటికీ మొత్తం మీద విద్యుత్తు అవసరం అధికంగానే కొనసాగుతోంది.

# డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడాలి
# -జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, ఏప్రిల్ 28**



మహబూబాబాద్ జిల్లాలో ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హెచ్పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసిఎల్ కంపెనీ ప్రతినిధులు, పెట్రోల్, డీజిల్ డీలర్లతో అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి డీజిల్, పెట్రోల్ కొరతపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డీజిల్, పెట్రోల్, గ్యాస్ ఆయిల్ వంటి ఇంధనాలను అందించాలని, ప్రస్తుత డిమాండ్ కనుగుణంగా లభ్యతను స్వీకరించి సరఫరా చేయుటలో వేగం పెంచాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే చర్యలు తీసుకుంటామని, అధిక ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిక వాహనాలు హార్వెస్టింగ్, ట్రాక్టర్ తదితర వాటికి ప్రాముఖ్యత కల్పించి ఇంధనాలు అందించాలని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, డీలర్లతో నిత్యం మాట్లాడుతూ సమస్యలు రాకుండా ఉత్పత్తులను అందించాలని ఆదేశించారు. పెట్రోల్ బంకులలో డబ్బాలలో డీజిల్, పెట్రోల్ తీసుకు వెళ్లడం రాదని, అవసరం లేకున్నా అధికంగా వినియోగించరాదని, సూచించారు. ప్రభుత్వం అత్యంత వేగంగా డీజిల్, పెట్రోల్ సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పెట్రోల్ పంపుల వద్ద ఎలాంటి ఆందోళన పరిస్థితులు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పెట్రోల్ పంపు యజమానులకు సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరా శాఖ అధికారి రమేష్, ఆయిల్ కంపెనీ సెల్స్ ప్రతినిధులు ప్రణీత్, సౌమ్యదీప్, హరీష్ రాజ్, పెట్రోల్, డీజిల్, డీలర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి: మంత్రి నిమ్మల




**అమరావతి, ఏప్రిల్ 28:**

రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్లతో కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించుకున్నారని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రానున్న రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్లతో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించుకున్నారని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. కీలకమైన 11 ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 2.69 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు 2.49 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుందని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువు ప్రాంతాలకు ప్రయోజనం కలిగించే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును గెజిట్‌లో చేరుస్తూ నోటిఫికేషన్ ఇవ్వడంలో సీఎం చంద్రబాబు కృషి ఫలించిందని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌తో శ్రీకాకుళం జిల్లాలోని నేరడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో నీటి పారుదల సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తితోపాటు ఉత్తరాంధ్రలోని నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ సీజ్



**హైదరాబాద్, ఏప్రిల్ 28 :**

హైదరాబాద్‌లోని సికింద్రబాద్ రైల్వే స్టేషన్, శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్, విదేశీ గంజాయినీ కస్టమ్స్, డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా.. వీటి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. మంగళవారం హైదరాబాద్ మహానగరంలో భారీ ఎత్తున డ్రగ్స్, విదేశీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో..సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీ ఎత్తున డ్రగ్స్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. స్టేషన్‌లో ఇద్దరు మహిళల నుంచి 11.4 కిలోల నిషేధిత అంఫెటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి.. విచారణ కోసం డీఆర్ఐ కార్యాలయానికి తరలించారు. స్వాధీనం చేసుకున్న ఈ డ్రగ్స్ విలువ రూ.11.40 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. స్టేషన్‌లో ఇద్దరు మహిళల నుంచి 11.4 కిలోల నిషేధిత అంఫెటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి.. విచారణ కోసం ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. స్టేషన్‌లో ఇద్దరు మహిళల నుంచి 11.4 కిలోల నిషేధిత అంఫెటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి.. విచారణ కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో.. సోమవారం బ్యాంకాక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రయాణికుడి వద్ద నుంచి 6.5 కేజీల విదేశీ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 2.15 కోట్ల ఉంటుందని తెలిపారు. డీఆర్ఐ అధికారులు ఇచ్చిన ముందస్తు సమాచారం మేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మాటు వేసి.. అతడిని పట్టుకున్నామని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఎవరికీ అనుమానం రాకుండా లగేజ్ బ్యాగులో దాచి విదేశీ గంజాయిని తీసుకొచ్చినట్లు తెలిసింది. స్మగ్లర్‌పై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు





**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంఎల్ఏ మురళీ నాయక్.**

**కేసముద్రం, ఏప్రిల్ 28**

ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు కొనుగోలు కేంద్రాల్లో పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల పరిధిలోని ఉప్పరపల్లిలో గ్రామంలో దన్నసరి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రామ నాగేశ్వర్ రావు, స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని, రైతు సంక్షేమం కోసం రైతులు పండించిన దాన్యం పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ని కూడా ఇస్తుందని, రైతు భరోసా నిధులు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రనికి తీసుకువచ్చి, ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశ్రు నాయక్, బండారు వెంకన్న, నీలం దుర్గేష్, వార్డ్ కౌన్సిలర్లు కిషోర్, తరాల వీరేష్, మార్కెట్ డైరెక్టర్స్ చింతకుంట్ల యాదగిరి, ఎండి.అయూబ్ ఖాన్, మహబూబాబాద్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, సిఈఓ మల్లారెడ్డి, ఏఓ వెంకన్న, అధికారులు, సర్పంచ్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రణాళిక లోపంతో రైతులకు ఇబ్బందులు

**రైతు సంఘం మండల అధ్యక్షుడు నీరుటి జలంధర్**

**కేసముద్రం, ఏప్రిల్ 28**



మొక్కజొన్నల కొనుగోలులో ప్రభుత్వం ప్రణాళిక లోపంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు నీరుటి జలంధర్ అన్నారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు జలంధర్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, మాట్లాడుతూ గత సంవత్సరం క్వింటాలకు 2400 రూపాయలకు పైగా వ్యాపారులు కొనుగోలు చేయడంతో ఈ సంవత్సరం రైతులు మొక్కజొన్నను అధికంగా సాగు చేయడంతో దిగుమతి ఎక్కువ మోతాదులో వచ్చిందని, మొక్కజొన్నలను వ్యాపారులు క్వింటాలుకు 1800కు మించి కొనుగోలు చేయడం లేదని, రూ. 2400 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి కొన్న ధాన్యాన్ని సరఫరా చేయలేక, రైతులకు సరిపడా బస్తాలను అందియలేక ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మిర్చిలో చీడపీడలు, ఇతర అపరాల పంటలు సాగుకు కోతుల బెడదతో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న మొక్కజొన్నలకు కూడా డీజిల్ సమస్యతో లారీలు రావడం లేదని, రైతులకు సరిపడా బస్తాలు అందివ్వలేకపోవడం శోచనీయమన్నారు. మార్కెట్ యార్డుల నిండా మొక్కజొన్న బస్తాలు ఉండడం, మరోపక్క వరి కోతలు ప్రారంభమై వరి ధాన్యం కూడా మార్కెట్ కు రావడం మూలంగా మార్కెట్ లోని సరుకులు ఖాళీ అయ్యేంతవరకు రైతులు మొక్కజొన్నలు తీసుకురావద్దని అధికారులు ప్రకటించారని, నగర శివారులలో పోలీసులు మార్కెట్ కు వచ్చే మొక్కజొన్న ట్రాక్టర్లు రాకుండా అడ్డుకుంటున్నారు. మిల్లుల్లో తక్కువ ధరకు అమ్ముకొని రైతులు మద్దతు ధర కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారనీ, ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు కోరారు.

# ఇరాన్ పతనం అంచున ఉంది -ట్రంప్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**



హర్మూజ్ దిగ్బంధనాన్ని ముగించాలని ఇరాన్ కోరిందన్న ట్రంప్. ఇరాన్ తమ నాయకత్వాన్ని చక్కదిద్దుకునే పనిలో ఉందని వ్యాఖ్య. అంతర్గత విభేదాలను వారు పరిష్కరించుకోవాలని సూచన ఇరాన్ పతనం అంచున ఉందని, ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ ప్రతినిధులే తమకు చెప్పారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. వీలైనంత త్వరగా హర్మూజ్ జలసంధిని కూడా తెరవాలని వారు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. హర్మూజ్ దిగ్బంధనాన్ని ముగించాలని వారు తమను కోరారని 'ట్రూత్' సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్టు పెట్టారు. ఇరాన్ తమ నాయకత్వాన్ని చక్కదిద్దుకునే పనిలో ఉందని ఆసక్తికర వ్యాఖ్య చేశారు. సుదీర్ఘ యుద్ధం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తమ దేశ ప్రతినిధులతో చర్చల విషయంలో ఇరాన్ ప్రభుత్వంలో ఉన్న అంతర్గత విభేదాలను వాళ్లు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. అయితే ఇరాన్ నుంచి ఎవరి ద్వారా తనకు ఈ సమాచారం అందిందనే . అలాగే ఈ సంభాషణ నేరుగా జరిగిందా లేక మధ్యవర్తి ద్వారా తెలిసిందా? రిపబ్లికన్ ప్రభుత్వంలో ఎవరికి ఈ సమాచారం అందింది? అనే ప్రశ్నలపై కూడా వైట్ హౌస్ స్పందించలేదు.

# పోలింగ్‌కు ముందు నాటు బాంబులు లభ్యం

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**




ఎన్ఐఏకు ఎన్నికల సంఘం కీలక సూచన. దక్షిణ పరగణాల జిల్లాలోని ఒక ఇంట్లో ఇటీవల నాటు బాంబులు లభ్యం. పోలింగ్ నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్ఐఏకు ఈసీ సూచన.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించిన ఈసీ. పశ్చిమ బెంగాల్‌లో రెండో దశలో జరగనున్న సమస్యాత్మక పోలింగ్ పోలింగ్ బూత్‌లకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఈడీకి కీలక సూచన చేసింది. పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటు బాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. రెండో దశ పోలింగ్ కోసం ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని ఈ పరిస్థితుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈసీ తెలిపింది. భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఒక ఇంట్లో నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఎన్ఐఏ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టింది. బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయింది. మిగతా 142 స్థానాల్లో రేపు (ఏప్రిల్ 29) పోలింగ్ జరగనుంది.

# నాడు కోహ్లీతో కలిసి వరల్డ్ కప్ ఆడాడు




**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

-ఇప్పుడు ఐపీఎల్ లో అంపైరింగ్ చేస్తున్నాడు

2008 అండర్-19 ప్రపంచకప్ హీరో.. ఇప్పుడు ఐపీఎల్ అంపైర్. మైదానంలో కలుసుకున్న విరాట్ కోహ్లీ, అజితేష్ అర్గల్ ఒకప్పుడు సహచరులు.. ప్రస్తుతం ఒకరు ఆటగాడు, మరొకరు అంపైర్ వారి కలయికకు సంబంధించిన దృశ్యాలు క్రికెట్ మైదానంలో ఎన్నో ఆసక్తికర దృశ్యాలు ఆవిష్కృతమవుతుంటాయి. అలాంటిదే ఐపీఎల్ 2026లో చోటుచేసుకుంది. ఒకప్పుడు ఒకే జట్టుకు ఆడి, దేశానికి ప్రపంచకప్ అందించిన ఇద్దరు ఆటగాళ్లు.. ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే మైదానంలో కలుసుకున్నారు. అయితే వారి పాత్రలు మారాయి. ఒకరు స్టార్ బ్యాటర్‌గా కొనసాగుతుంటే, మరొకరు అంపైర్‌గా కొత్త బాధ్యతలు చేపట్టారు. వారే విరాట్ కోహ్లీ, అజితేష్ అర్గల్. 2008లో విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో భారత్ అండర్-19 ప్రపంచకప్ గెలిచిన సంగతి తెలిసిందే. ఆ జట్టులో అజితేష్ అర్గల్ కీలక సభ్యుడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో కేవలం 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఆ తర్వాత కోహ్లీ భారత జట్టులో సూపర్‌స్టార్‌గా ఎదిగితే, అర్గల్ కెరీర్ మాత్రం అంతగా ముందుకు సాగలేదు. కొంతకాలం ఐపీఎల్‌లో ఆడినా, తర్వాత క్రికెట్‌కు దూరమై ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరాడు. అయితే, క్రికెట్‌పై మమకారం చంపుకోలేక బీసీసీఐ అంపైరింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై, ఇప్పుడు ఐపీఎల్‌లో అంపైర్‌గా సేవలందిస్తున్నాడు. ఏప్రిల్ 27న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ఆ జట్టులో అజితేష్ అర్గల్ కీలక సభ్యుడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో కేవలం 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఆ తర్వాత కోహ్లీ భారత జట్టులో సూపర్‌స్టార్‌గా ఎదిగితే, అర్గల్ కెరీర్ మాత్రం అంతగా ముందుకు సాగలేదు. కొంతకాలం ఐపీఎల్‌లో ఆడినా, తర్వాత క్రికెట్‌కు దూరమై ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరాడు. అయితే, క్రికెట్‌పై మమకారం చంపుకోలేక బీసీసీఐ అంపైరింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై, ఇప్పుడు ఐపీఎల్‌లో అంపైర్‌గా సేవలందిస్తున్నాడు. ఏప్రిల్ 27న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ఆ జట్టులో అజితేష్ అర్గల్ కీలక సభ్యుడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో కేవలం 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఆ తర్వాత కోహ్లీ భారత జట్టులో సూపర్‌స్టార్‌గా ఎదిగితే, అర్గల్ కెరీర్ మాత్రం అంతగా ముందుకు సాగలేదు. కొంతకాలం ఐపీఎల్‌లో ఆడినా, తర్వాత క్రికెట్‌కు దూరమై ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరాడు. అయితే, క్రికెట్‌పై మమకారం చంపుకోలేక బీసీసీఐ అంపైరింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై, ఇప్పుడు ఐపీఎల్‌లో అంపైర్‌గా సేవలందిస్తున్నాడు. తర్వాత క్రికెట్‌కు దూరమై ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరాడు. అయితే, క్రికెట్‌పై మమకారం చంపుకోలేక బీసీసీఐ అంపైరింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై, ఇప్పుడు ఐపీఎల్‌లో అంపైర్‌గా సేవలందిస్తున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌కు అర్గల్ అంపైర్‌గా వ్యవహరించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత కోహ్లీ, అర్గల్ మాట్లాడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తమ పాత స్నేహితుడిని అంపైర్ పాత్రలో చూసిన కోహ్లీ నవ్వుతూ పలకరించడం అభిమానులను ఆకట్టుకుంది. ఒకే డ్రెస్సింగ్ రూమ్ పంచుకున్న స్నేహితులు.. ఒకరు ఆటగాడిగా, మరొకరు అంపైర్‌గా ఒకే మైదానంలో కలవడం "లైఫ్ ఫుల్ సర్కిల్" అంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.

# విశాఖ డేటా సెంటర్ క్రెడిట్ గత వైసీపీ ప్రభుత్వానిదే: గుడివాడ అమర్నాథ్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**



జగన్ హయాంలోనే అదానీ గ్రూప్‌కు 130 ఎకరాల భూమి కేటాయించామన్న గుడివాడ. అప్పట్లోనే తాము సింగపూర్ ప్రభుత్వానికి లేఖలు రాశామని వెల్లడి ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం గట్టి హామీ తీసుకోలేదని విమర్శ విశాఖ డేటా సెంటర్ ప్రాజెక్ట్ వెనుక ఉన్న అసలు క్రెడిట్ గత వైసీపీ ప్రభుత్వానిదేనని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. జగన్ హయాంలోనే అదానీ గ్రూప్‌కు 130 ఎకరాల భూమి కేటాయించామని, 2021 నుంచే విశాఖను డేటా సెంటర్ హబ్‌గా మార్చేందుకు తాము పునాదులు వేశామని ఆయన స్పష్టం చేశారు. గూగుల్ సంస్థ విశాఖకు రావడానికి అప్పట్లోనే తాము సింగపూర్ ప్రభుత్వానికి రాసిన లేఖలు, సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ ప్రయత్నాలే కారణమని గుర్తుచేశారు. అయితే, ప్రాజెక్ట్ అమలు తీరుపై అమర్‌నాథ్ తీవ్రమైన సందేహాలను లేవనెత్తారు. ప్రభుత్వం సుమారు రూ. 22 వేల కోట్ల భారీ రాయితీలు ఇస్తున్నప్పటికీ, ఒప్పందంలో కేవలం 200 ఉద్యోగాల ప్రస్తావనే ఉండటంపై ఆయన మండిపడ్డారు. మొదట్లో లక్షా 80 వేల ఉద్యోగాలు వస్తాయని చెప్పి, ఇప్పుడు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే, గూగుల్ కేవలం డేటా హబ్ కే పరిమితం కాకుండా, ఒక ఫుల్ ఫ్లెడ్జ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాయితీలు ఇచ్చే సమయంలో ఉద్యోగాల కల్పనపై గట్టి హామీ ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల విషయంలో కూడా ఆయన సాంకేతిక సమస్యలను ప్రస్తావించారు. డేటా సెంటర్లకు నిరంతరం అవసరమయ్యే భారీ విద్యుత్, నీటి సరఫరాను ప్రభుత్వం ఎలా సమకూరుస్తుందని నిలదీశారు. ముఖ్యంగా గోదావరి నీటిని కేవలం రెండు నెలల్లో విశాఖకు తీసుకురావడం అసాధ్యమని, పైప్‌లైన్ కనెక్టివిటీ లేకపోవడం, పోలవరం నుంచి నీటిని తరలించడంలో ఉన్న ఎత్తు సమస్యల గురించి ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఇంధన కొరతను కూడా ప్రస్తావిస్తూ, ఇలాంటి పరిస్థితుల్లో పరిపాలనలో లోపాలు స్పష్టంగా ఒప్పందంలో కేవలం 200 ఉద్యోగాల ప్రస్తావనే ఉండటంపై ఆయన మండిపడ్డారు. మొదట్లో లక్షా 80 వేల ఉద్యోగాలు వస్తాయని చెప్పి, ఇప్పుడు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే, గూగుల్ కేవలం డేటా హబ్ కే పరిమితం కాకుండా, ఒక ఫుల్ ఫ్లెడ్జ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాయితీలు ఇచ్చే సమయంలో ఉద్యోగాల కల్పనపై గట్టి హామీ ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల విషయంలో కూడా ఆయన సాంకేతిక సమస్యలను ప్రస్తావించారు. అలాగే, గూగుల్ కేవలం డేటా హబ్ కే పరిమితం కాకుండా, ఒక ఫుల్ ఫ్లెడ్జ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాయితీలు ఇచ్చే సమయంలో ఉద్యోగాల కల్పనపై గట్టి హామీ ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల సెంటర్లకు నిరంతరం అవసరమయ్యే భారీ విద్యుత్, నీటి సరఫరాను ప్రభుత్వం ఎలా సమకూరుస్తుందని నిలదీశారు. ముఖ్యంగా గోదావరి నీటిని కేవలం రెండు నెలల్లో విశాఖకు తీసుకురావడం అసాధ్యమని, పైప్‌లైన్ కనెక్టివిటీ లేకపోవడం, పోలవరం నుంచి నీటిని కనిపిస్తున్నాయని విమర్శించారు.

# స్వయ జనగణన నమోదు

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28**



దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వయ జనగణన నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు తన కుటుంబ సభ్యులతో కలసి సోమవారం స్వయ జనగణన నమోదు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ దేశ ప్రగతికి, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రవేశపెట్టిన ఈ సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం ద్వారా ప్రజలు తమ వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చు మరియు ఎమ్మిగనూరు నియోజవర్గ ప్రజలందరూ తమ బాధ్యతగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, వీఆర్ఓ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యసిబ్బందిపై సస్పెన్షన్ వేటు

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు వైద్యసిబ్బందిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఇందులో కాంట్రాక్ట్ బేసిక్ కింద పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సికిందర్, స్టాఫ్ నర్స్ జ్యోస్పిన ఉన్నారు. ఈనెల15వ తేదీన జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా చేశారు. ఈ క్రమంలో సిబ్బంది సంబంధిత ఉద్యోగుల నిర్లక్ష్య విధులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఆమె వచ్చే సమయానికి ఇద్దరు వైద్యులు,ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మశిస్టు విధులకు హాజరుకాలేదని గుర్తించారు. తనిఖీచేసి తిరిగి వెళ్లుతున్న సమయంలో వారు వచ్చారు. ఇందులో డాక్టర్లు అబ్బీపురం సచివాలయంలో కలెక్టర్ను కలిసి సంజాయిషీ చెప్పుకున్నప్పటికీ కలెక్టర్ వారిని మందలించారు. ఎంపీహెచ్ఈవో ముగ్గురు సిబ్బంది తరుపున మూమెంట్ రిజిష్టర్లో రాసి సంతకాలు చేసి ఉండటాన్ని గమనించారు. వీరందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరిగింది. ఇందులో భాగంగానే మొదటగా ఇద్దరు కాంట్రాక్టు బేసిక్ కింద పనిచేస్తున్న ఉద్యోగులపై వేటు వేయడం జరిగింది. ఈ మేరకు బాధిత ఉద్యోగులు సస్పెన్షన్ ధృవీకరణ పత్రాలను అందుకున్నారు.

# ఆ వాహనాలకు భవిష్యత్తు లేదు: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

శిలాజ ఇంధన ఆధారిత రవాణా నుంచి బయటకు రావాలన్న గడ్కరీ
సీఎన్జీ, ఎలక్ట్రిక్ తదితర వాహనాల వైపు మళ్లాలని సూచన
ప్రజలు చౌక వాహనం కంటే సురక్షిత వాహనానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్న గడ్కరీ డీజిల్, పెట్రోల్ వాహనాలకు భవిష్యత్తు లేదని, శిలాజ ఇంధన ఆధారిత రవాణా నుంచి త్వరగా బయటపడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం జరిగిన బస్ వరల్డ్ ఇండియా 2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మన దేశంలో ప్రజారవాణా వ్యవస్థలో శిలాజ ఇంధనాలకు భవిష్యత్తు లేదని అన్నారు. హైడ్రోజన్, ఇథనాల్, సీఎన్జీ, ఎల్ఎన్జీ, ఎలక్ట్రిక్ వాహనాల వైపు మారాలని సూచించారు. భౌగోళిక రాజకీయ అస్థిరతల కారణంగా చమురు సరఫరా గొలుసులో ఆందోళనలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ప్రత్యామ్నాయం చూడాలనే చర్చ సాగుతోంది. ఇలాంటి తరుణంలో గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. బయోఫ్యూయల్ వంటి స్వదేశీ, స్వచ్ఛమైన ఇంధనాల వైపు మళ్లడం తప్పనిసరి అన్నారు. రవాణా రంగం తక్కువ ఖర్చుతో కూడిన, కాలుష్యరహిత, స్వదేశీ పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు. ఖర్చు తగ్గించుకోవడానికి భద్రత, నాణ్యత విషయాల్లో రాజీపడకూడదని బస్సుల తయారీదారులను ఉద్దేశించి సూచించారు. ప్రజలు ఇప్పుడు చౌక వాహనం కంటే సురక్షితమైన, మెరుగైన వాహనానికే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో బస్సుల తయారీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి వెయ్యి మంది కోసం ఎనిమిది బస్సులు ఉంటే, మన దేశంలో కేవలం రెండు ఉన్నాయని అన్నారు. రాబోయే మూడేళ్లలో ఎలక్ట్రిక్ బస్సుల అవసరం 1.5 లక్షల యూనిట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి





**సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం**

**ఎమ్మిగనూరు. పల్లె వెలుగు ఏప్రిల్ 28**

క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సి హోదా చెల్లదని, రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నదని, ఎస్సీలకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 లు ఎందుకున్నాయో అర్థం కావడం లేదని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏ.ఐ.సి.సి) రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని హోసన్న మందిరం నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, యూత్ ఫెలోషిప్ కో-ఆర్డినేటర్ యస్. ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో "రన్ ఫర్ జీసస్ సక్సెస్ మీట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాస్టర్లు, దళిత,ప్రజా సంఘాల ప్రతినిధులు, దళిత క్రైస్తవ యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఈ తీర్పు దళితులను, కులపరమైన వేధింపులు, అత్యాచార హత్యలు చేసే అగ్రకుల దుర హంకారులకు అడ్డు అదుపు లేని అధికారాన్ని కల్పించడమే అవుతుందని మండిపడ్డారు. దళిత, గిరిజనులకు, ముస్లిం, క్రైస్తవ మైనార్టీలకు రక్షణ కల్పించాల్సిన న్యాయస్థానాలే ఇటువంటి అప్రజాస్వామిక రాజ్యాంగ వ్యతిరేక తీర్పులిస్తే! వాళ్లకు రక్షణ ఎవరు అని ప్రశ్నించారు. మతం మారిన అగ్రకులాలకు ఈ.డబ్ల్యూ.ఎస్ ద్వారా విద్యా, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు మతం మారిన దళితులకు మాత్రం 15 శాతం రిజర్వేషన్లు వర్తించవా! ఇది అగ్రకులాలకు, అణగారిన కులాలకు మధ్య చూపుతున్న వివక్షతగా భావిస్తున్నామన్నారు. గత 70 ఏళ్ల నుండి కేంద్ర ప్రభుత్వాలు నియమించిన బి.సి.కమిషన్, మండలి కమిషన్, మైనార్టీ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ ల నివేదికల ఆధారంగా దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలన్నారు. నూతనంగా నియమించబడిన మాజీ సిజెఐ కె.జి.బాలకృష్ణణ్ కమిషన్ నివేదికను వేగవంతంగా పూర్తి చేయించి బహిర్గత పరిచి సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా దళిత క్రైస్తవులు హక్కుల కోసం రోడ్డుకెక్కి గర్జించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. జయరాజు బండెల, యాకోబు, దాసు,జాన్ సామేల్, యోహాను, ఆనందరాజు, దానియేల్, ఆ షేర్ భూషణం, సేతు నాయక్, సుదర్శనం, ప్రవీణ్ కుమార్ మరియు దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏసీ దేవదానం, ఉపాధ్యాయులు కె.రాజశేఖర్, దళిత క్రైస్తవ యువకులు యన్. తిలక్ రావు, సుందర్ సిన్హా, మద్రి ఏసెపు, కదిరికోట పీటర్,ఆర్.సి.యం చర్చి ప్రవీణ్, కొమ్మినేని ప్రేమ్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ స్థానిక ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్
# తుడిచిపెట్టుకుపోయిన ఆప్, కాంగ్రెస్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**



అహ్మదాబాద్, సూరత్ వంటి నగరాల్లో బీజేపీ ప్రభంజనం. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల ఘోర ఓటమి. పోర్ బందర్, మోర్బీ వంటి ప్రాంతాల్లో అన్ని సీట్లలో బీజేపీ విజయం. నగరాలతో పాటు పల్లెల్లోనూ పట్టు నిలుపుకున్న కాషాయ పార్టీ గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా పంచాయతీలు, తాలూకా పంచాయతీల్లో కమలం పార్టీ గెలుపు యాత్ర కొనసాగింది. ఈ ఫలితాలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీకి ఉన్న బలమైన పట్టును మరోసారి చాటిచెప్పాయి. కాంగ్రెస్ పార్టీ ఈ రేసులో చాలా వెనుకబడిపోయింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఉనికే కోల్పోయింది. అహ్మదాబాద్, సూరత్ నగరాల్లో భారీ గెలుపు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో బీజేపీ క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోయింది. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 192 సీట్లు ఉండగా.. బీజేపీ 158 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది. సూరత్ నగరంలో కమలం హవా స్పష్టంగా కనిపించింది. అక్కడున్న 120 సీట్లలో కాషాయ పార్టీ 115 గెలుచుకుంది. గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చిన ఆప్ 4 సీట్లు, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలిచాయి. రాజకోట్, వడోదర, భావ్‌నగర్ ఫలితాలు రాజకోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న 72 సీట్లలో బీజేపీ 65 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ 7 సీట్లకు పరిమితమైంది. వడోదరలో 76 సీట్లలో 69 బీజేపీ ఖాతాలో పడగా, కాంగ్రెస్ 6 సీట్లు గెలిచింది. భావ్‌నగర్‌లో 52 సీట్లకుగానూ బీజేపీ 44 గెలిచింది. కాంగ్రెస్ 8 స్థానాలు పొందింది. ఈ మూడు నగరాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అసలు ఖాతా తెరవలేకపోయింది. పోర్ బందర్, మోర్బీ నగరాల్లో బీజేపీ చారిత్రక విజయం అందుకుంది. ఈ రెండు చోట్ల ఉన్న 52 సీట్లను బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. అంటే ప్రతిపక్షాలకు ఒక్క సీటు కూడా దక్కలేదు. సురేంద్రనగర్‌లో 52 సీట్లలో బీజేపీ 51 గెలిచింది. జామ్‌నగర్‌లో 54 సీట్లు తన ఖాతాలో వేసుకుంది. మున్సిపాలిటీలు, పంచాయతీల లెక్కలు 84 మున్సిపాలిటీల్లోని 2,030 సీట్లలో బీజేపీ 1,791 స్థానాలు గెలిచి విజయ దుందుభి మోగించింది. కాంగ్రెస్ 414 సీట్లు సాధించింది. 34 జిల్లా పంచాయతీల్లో ఉన్న 1,090 సీట్లలో కమలం పార్టీ 568 గెలుచుకోగా, కాంగ్రెస్ 77 సీట్లకే పరిమితమైంది. ఇక 260 తాలూకా పంచాయతీల్లోని 5,234 సీట్లలో బీజేపీ 2,397 స్థానాలు గెలుచుకుంది. ఇక్కడ కాంగ్రెస్‌కు 591 సీట్లు దక్కాయి. ఈ ఫలితాల ద్వారా గుజరాత్‌లో బీజేపీ తిరుగులేని శక్తిగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడం, బీజేపీ సంస్థాగత బలం ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి.

# తలసానికి కీలక బాధ్యతలను అప్పగించిన కేటీఆర్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**



రాబోయే ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘ చర్చ. దొంగ ఓట్లు, డబుల్ ఓట్ల విషయంలో పకడ్బందీగా వ్యవహరించాలని సూచన ఈ కార్యక్రమానికి పర్యవేక్షకుడిగా తలసాని నియామయం. ప్రతి నియోజకవర్గంలో బూత్ లెవెల్ అసిస్టెంట్లను నియమించాలన్న తలసాని(హైదరాబాద్ జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈరోజు జరిగిన కీలక సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి ఆయన రాబోయే ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు కీలక బాధ్యతలను అప్పగించారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని కేటీఆర్ ఆదేశించారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో జుబ్లీహిల్స్ వంటి చోట్ల జరిగిన పరిణామాలను గుర్తు చేస్తూ, ప్రత్యర్థి పార్టీలు నమోదు చేయించే దొంగ ఓట్లు, డబుల్ ఓట్లను గుర్తించి... వాటిని తొలగించేలా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. నగరంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడటం, కొత్త ఓటర్ల నమోదులో కార్యకర్తలు చొరవ చూపడంపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ మొత్తం కార్యక్రమానికి పర్యవేక్షకుడిగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కేటీఆర్ నియమించారు. ఈ బాధ్యతలపై తలసాని మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గంలో బూత్ లెవల్ అసిస్టెంట్లను తక్షణమే నియమించాలని కోరారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా బూత్ స్థాయి నుంచే కాపలా కాయాలని స్పష్టం చేశారు. నగర రాజకీయాల్లో ఓటర్ల జాబితాయే గెలుపోటములను నిర్ణయిస్తుందని, అందుకే దీనిపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని ఆయన పార్టీ నేతలకు సూచించారు.

# అగ్రరాజ్యాలతో పోటీ -అత్యధిక సైనిక వ్యయం చేసే టాప్ 5 దేశాల్లో భారత్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

ప్రపంచ సైనిక వ్యయంలో 5వ స్థానానికి చేరిన భారత్ 2025లో భారత్ రక్షణ వ్యయం 92.1 బిలియన్ డాలర్లుగా నమోదు 2024తో పోలిస్తే 8.9 శాతం పెరిగిన భారత సైనిక ఖర్చు రెండో స్థానంలో చైనా.. 31వ స్థానంలో పాకిస్థాన్ ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యయం 2.8 ట్రిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరిన వైనం ప్రపంచంలో అత్యధికంగా సైనిక వ్యయం చేసే దేశాల జాబితాలో భారత్ ఐదో స్థానంలో నిలిచింది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి) సోమవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025లో భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఈ జాబితాలో అమెరికా, చైనా, రష్యా, జర్మనీ తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ మొత్తం సైనిక వ్యయంలో భారత్ వాటా 3.2 శాతంగా నమోదైంది. 2025లో భారత్ రక్షణ వ్యయం 92.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది 2024తో పోలిస్తే 8.9 శాతం అధికం. పాకిస్థాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వంటి పరిణామాల కారణంగా సైనిక సన్నద్ధతను పెంచుకోవడానికి భారత్ అత్యవసర ఆయుధ కొనుగోళ్లు చేపట్టింది. ఈ కారణాలతోనే రక్షణ వ్యయం పెరిగినట్లు నివేదిక స్పష్టం చేసింది. పొరుగు దేశాల సైనిక వ్యయం కూడా భారీగా పెరుగుతోందని ఈ నివేదిక హైలైట్ చేసింది. ప్రపంచంలో రెండో అతిపెద్ద రక్షణ వ్యయం కలిగిన చైనా, తన బడ్జెట్‌ను 7.4 శాతం పెంచుకుని 336 బిలియన్ డాలర్లకు చేర్చింది. మరోవైపు, పాకిస్థాన్ కూడా తన సైనిక వ్యయాన్ని 11 శాతం పెంచి 11.9 బిలియన్ డాలర్లకు తీసుకువెళ్లింది. ప్రపంచ దేశాల జాబితాలో పాకిస్థాన్ 31వ స్థానంలో



నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యయం 2025లో 2,887 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరినట్లు నివేదిక వెల్లడించింది. అమెరికా, చైనా, రష్యా.. ఈ మూడు దేశాల మొత్తం వ్యయమే 1,480 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం వ్యయంలో 51 శాతానికి సమానం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్లను భారీగా పెంచుతున్నాయి. భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, విదేశీ ఆయుధ దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. రష్యా.. ఈ మూడు దేశాల మొత్తం వ్యయమే 1,480 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం వ్యయంలో 51 శాతానికి సమానం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్లను భారీగా పెంచుతున్నాయి. భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, విదేశీ ఆయుధ దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులకు నిదర్శనంగా కనిపిస్తోంది.రష్యా.. ఈ మూడు దేశాల మొత్తం వ్యయమే 1,480 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం వ్యయంలో 51 శాతానికి సమానం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్లను భారీగా పెంచుతున్నాయి. భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, విదేశీ ఆయుధ దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులకు నిదర్శనంగా కనిపిస్తోంది.రష్యా.. ఈ మూడు దేశాల మొత్తం వ్యయమే 1,480 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం వ్యయంలో 51 శాతానికి సమానం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్లను భారీగా పెంచుతున్నాయి. భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, విదేశీ ఆయుధ దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులకు నిదర్శనంగా కనిపిస్తోంది.రష్యా.. ఈ మూడు దేశాల మొత్తం వ్యయమే 1,480 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం వ్యయంలో 51 శాతానికి సమానం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్లను భారీగా పెంచుతున్నాయి. భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, విదేశీ ఆయుధ దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులకు నిదర్శనంగా కనిపిస్తోంది.రష్యా.. ఈ మూడు దేశాల మొత్తం వ్యయమే 1,480 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ప్రపంచ మొత్తం వ్యయంలో 51 శాతానికి సమానం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా ఐరోపా దేశాలు తమ రక్షణ బడ్జెట్లను భారీగా పెంచుతున్నాయి. భారత్ రక్షణ వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, విదేశీ ఆయుధ దిగుమతులపై ఆధారపడటం క్రమంగా తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులకు నిదర్శనంగా కనిపిస్తోంది.ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ వేస్తున్న బలమైన అడుగులకు నిదర్శనంగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ మహిళా వ్యతిరేకి అని శశి థరూర్ అంగీకరించారు -కిరన్ రిజిజు

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

పార్లమెంట్ సమావేశాల తర్వాత థరూర్ తనతో మాట్లాడారన్న కిరణ్ రిజిజు మహిళా రిజర్వేషన్లను విపక్షాలు అడ్డుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్య బిల్లును విపక్షాలు అడ్డుకుంటాయని కలలో కూడా ఊహించలేదన్న రిజిజు మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో జాతీయ రాజకీయాల్లో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు సమావేశాల తర్వాత శశి థరూర్ తనతో మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకి




కావచ్చు, కానీ నన్ను ఎవరూ అలా అనలేరు" అన్నట్లు రిజిజు వెల్లడించారు. ఇది పరోక్షంగా కాంగ్రెస్ తీరును థరూర్ తప్పుబట్టడమేనని రిజిజు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం దురదృష్టకరమని, దీనికి ఆయా పార్టీలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రిజిజు హెచ్చరించారు. బిల్లు నెగ్గదని బీజేపీకి ముందే తెలుసన్న విమర్శలను ఆయన కొట్టిపారేశారు. మహిళలకు మేలు చేసే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తాయని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. మోదీని టార్గెట్ చేస్తే నాయకుల భవిష్యత్తు పతనం అవుతుందని హెచ్చరించారు. ఆమ్ ఆద్మీ పార్టీని కేజ్రీవాల్ తన సొంత ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా మార్చేశారని రిజిజు విమర్శించారు. రాబోయే అసోం ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి: రాజ్‌నాథ్ సింగ్

**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని వ్యాఖ్య ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్న రాజ్‌నాథ్ సింగ్ ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వెనుకాడకూడదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత సంవత్సరం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు



ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతుతో జరిగి సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని వ్యాఖ్యానించారు. జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతుతో జరిగి సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతుతో జరిగి సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ ముందుండాలని కోరారు. గత కొన్నేళ్లుగా కోల్పోయారని ఇటీవలి యుద్ధాలను ఉద్దేశించి అన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆలయం వద్ద ఘన స్వాగతం పలికిన మంత్రి ఆనం, టీటీడీ ఛైర్మన్ పండితుల నుంచి వేదాశీర్వచనం అందుకున్న ఉపరాష్ట్రపతి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించాక ఇది రెండోసారి తిరుమల పర్యటన దేశ ప్రజల శాంతి, శ్రేయస్సు కోసం ప్రార్థించినట్లు వెల్లడి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మంగళవారం నాడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. అర్చకులు 'ఇస్తికఫాల్'తో సంప్రదాయబద్ధంగా ఆయనను ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం ఉపరాష్ట్రపతి ధ్వజస్తంభానికి నమస్కరించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వకుళమాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు చేశారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో కలిసి స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రధాన ఆలయానికి ఎదురుగా ఉన్న బేడీ ఆంజనేయస్వామిని కూడా ఆయన దర్శించుకున్నారు. ఈ పర్యటనలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశ ప్రజల శాంతి, శ్రేయస్సు, సౌభాగ్యం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు ఉపరాష్ట్రపతి తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన, సోమవారం రాత్రి తిరుపతికి చేరుకున్నారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాధాకృష్ణన్ తిరుమల రావడం ఇది రెండోసారి. గత ఏడాది సెప్టెంబర్ 25న కూడా ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి టీటీడీ నిర్మించిన 'వెంకటాద్రి నిలయం' యాత్రికుల వసతి సముదాయాన్ని ప్రారంభించారు.

# ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే నిలిపివేత తప్పదు విమాన సంస్థల లేఖ




**పల్లె వెలుగు ఏప్రిల్ 28**

యుద్ధం కారణంగా పెరిగిన ఏటీఎఫ్ ధర పెరిగిన ధరలతో విమానాలు నడపడం కష్టంగా మారిందని లేఖ ఎయిరిండియా, ఇండిగో, స్పైస్ జెట్ సంస్థల లేఖ ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం భారత్ సహా ప్రపంచ విమానయాన రంగంపై తీవ్రంగా పడుతోంది. అధిక ఇంధన ధరల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విమానయాన సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పెరిగిన ఇంధన ధరలతో విమానాలను నడపడం కష్టంగా మారిందని, ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే విమాన సేవలను నిలిపివేయడం తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నాయి. ఈ మేరకు ఎయిరిండియా, ఇండిగో, స్పైస్ జెట్ సంస్థలతో ఏర్పాటైన ది ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్స్ పౌర విమానయాన శాఖ కార్యదర్శికి మంగళవారం లేఖ రాసింది. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఉపశమనం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. విమానాల నిర్వహణలో 40 శాతం వాటా ఇంధనానిదే ఉంటుంది. యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు భారీగా పెరగడంతో విమానయాన సంస్థల ఆధ్వర్యంలోని సంస్థ లేఖ రాసింది. జెట్ ఫ్యూయల్ ధరలు భారీగా పెరగడంతో సర్వీసులు నడపడం కష్టంగా మారిందని తన లేఖలో పేర్కొంది. ఇప్పటికే విమానయాన సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలిపాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం మద్దతు లేకుంటే నిలిపివేత శరణ్యమని పేర్కొంది. ఏటీఎఫ్ ధరలను స్థిరీకరించాలని ఈ లేఖలో కోరాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో విమాన ధరలు పెరిగినప్పుడు, ఏటీఎఫ్ ధరలు పెరగకుండా ఉండేలా గతంలో మాదిరి క్రాక్ బ్యాండును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏటీఎఫ్‌పై ఉన్న 11 శాతం ఎక్సైజ్ సుంకాన్ని ఎత్తివేయాలని కోరాయి.

## ఎన్టీఆర్ వైద్యసేవ: ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిల చెల్లింపు షురూ



పల్లె వెలుగు ఏప్రిల్ 28

ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ఆసుపత్రులకు బకాయిల చెల్లింపు ప్రారంభం. 'బిల్ డిస్కౌంటింగ్' విధానంలో రూ.1000 కోట్లు విడుదల. ఇప్పటికే 25 ఆసుపత్రులకు రూ. 62 కోట్ల చెల్లింపు పూర్తి. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించిన మొత్తం రూ.5,556 కోట్లు(ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రులకు పేరుకుపోయిన బకాయిల చెల్లింపు ప్రక్రియను ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. 'ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ అగ్రిమెంట్' (టీబీడీఏ) విధానంలో సుమారు రూ.1,000 కోట్లను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 25 ఆసుపత్రులకు రూ.62 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ ద్వారా ఈ చెల్లింపులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 323 ఆసుపత్రులు ఈ విధానం కింద దరఖాస్తు చేసుకున్నాయి. బకాయిల చెల్లింపు పురోగతిపై ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈఓ చక్రధర్ బాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నివేదించారు. ప్రస్తుతం 873 ప్రైవేటు ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వం రూ.2,044 కోట్లు బకాయి పడింది. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.1,000 కోట్ల బిల్లుల పరిశీలన పూర్తి చేసి, చెల్లింపులు జరుపుతోంది. ఈ విధానంలో, ప్రభుత్వం తరఫున ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీపీఎఫ్‌సీ) నిధులు చెల్లిస్తుంది. ఆసుపత్రులకు చెల్లించాల్సిన మొత్తంలో వార్షిక వడ్డీని ముందుగానే మినహాయించి, మిగిలిన మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ట్రస్టు అనుబంధ ఆసుపత్రులకు మొత్తం రూ.5,556 కోట్లు చెల్లించింది. గత వైకాపా ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.2,403 కోట్ల బకాయిలను కూడా ఇందులో భాగంగానే చెల్లించడం గమనార్హం. తాజా చెల్లింపులతో కలిపి ఆసుపత్రులకు మరింత ఊరట లభించనుంది.

## వైభవ్ సూర్యవంశీపై మనుభాకర్ అభిప్రాయం కోరిన జర్నలిస్ట్

పల్లె వెలుగు ఏప్రిల్ 28



ఒలింపిక్ షూటర్ మను భాకర్‌కు ఎదురైన అనుచిత ప్రశ్న యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై అభిప్రాయం కోరిన జర్నలిస్ట్ ఒక క్రీడాకారిణిని మరో క్రీడ గురించి అడగడంపై సోషల్ మీడియాలో ఆగ్రహం మను విజయాలను అగౌరవపరిచేలా ఉందని పలువురి విమర్శలు దేశంలో క్రికెట్ ఆధిపత్యమే దీనికి కారణమని నెటిజన్ల అభిప్రాయం ఒలింపిక్ పతక విజేత, స్టార్ షూటర్ మను భాకర్‌కు ఒక వింత ప్రశ్న ఎదురైంది. ఇదిప్పుడు సోషల్ మీడియాలో పెద్ద దుమారానికి దారితీసింది. 15 ఏళ్ల యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ గురించి మీ అభిప్రాయం ఏంటని ఓ విలేకరి మను భాకర్‌ను ప్రశ్నించారు. దీనిపై క్రీడాభిమానులు, ప్రముఖులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఒక క్రీడలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన క్రీడాకారిణిని, మరో క్రీడకు చెందిన ఆటగాడి గురించి అడగడం ఆమె విజయాలను అగౌరవపరచడమేనని విమర్శిస్తున్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 75వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ టీమ్ డైరెక్టర్ జాయ్ భట్టాచార్య స్పందిస్తూ "ఆమె ఒక ఒలింపిక్ పతక విజేత. వైభవ్ సూర్యవంశీ గురించి ఆమె ఏమనుకుంటుందో అడగడం ఆమెను, ఆమె క్రీడను అవమానించడమే. దేశంలో క్రికెట్‌కే అగ్రతాంబూలం. ఒక హెడ్‌లైన్ కోసం ఇంకో సెలబ్రిటీ అభిప్రాయం అవసరం లేదు" అని ఎక్స్ వేదికగా అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఎప్పుడైనా ఒక క్రికెటర్‌ను ఇతర క్రీడలకు చెందిన వర్ధమాన క్రీడాకారుల గురించి అడిగారా? అని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మను ఏమన్నారంటే? మను భాకర్ మాత్రం చాలా హుందాగా స్పందించారు. "ప్రతిభకు వయసుతో సంబంధం లేదు. సరైన మార్గదర్శకత్వం, మంచి మనుషులు చుట్టూ ఉంటే ఎవరైనా రాణిస్తారు. వైభవ్ సూర్యవంశీ కచ్చితంగా భవిష్యత్తులో పెద్ద స్టార్ అవుతాడు" అని ఆమె అన్నారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రెండు కాంస్య పతకాలు గెలిచి, ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

# వినాశకాలే విపరీత బుద్ధి అని పెద్దలు ఊరికే అనలేదు: సజ్జనార్

పల్లె వెలుగు ఏప్రిల్ 28



పెట్రోల్ బంక్‌లో యువకుల బైక్ స్టంట్‌పై సీపీ సజ్జనార్ ఆగ్రహం అమ్మాయిలను ఇంప్రెస్ చేసేందుకు చేసిన విన్యాసం వికటించిన వీడియో వైరల్ 'వీలింగ్స్' తల్లిదండ్రులకు కన్నీటి 'ఫీలింగ్స్' మిగల్చొద్దంటూ హితవు ప్రమాదకర ప్రదేశాల్లో స్టంట్లు మూర్ఖత్వమని హెచ్చరిక బాధ్యతగా మెలగాలని యువతకు సజ్జనార్ సూచన యువత రోడ్లపై చేసే ప్రమాదకర బైక్ విన్యాసాలపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ మరోసారి తీవ్రంగా స్పందించారు. పెట్రోల్ బంక్ లాంటి అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో కొందరు యువకులు చేసిన బైక్ స్టంట్‌కు సంబంధించిన వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేస్తూ, యువతకు ఆయన గట్టిగా హితవు పలికారు. వివరాల్లోకి వెళితే, ఓ పెట్రోల్ బంకు వద్ద అమ్మాయిలను చూసి ఇద్దరు యువకులు బైక్‌పై వీలింగ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆ స్టంట్ వికటించి మరో బైక్ ను ఢీకొట్టారు. దీంతో అక్కడున్న వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, ఓ వ్యక్తి ఆ యువకుడిపై చేయి కూడా చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ వీడియోను పంచుకుంటూ సజ్జనార్ తనదైన శైలిలో స్పందించారు. "వినాశకాలే విపరీత బుద్ధి అని పెద్దలు ఊరికే అనలేదు. పెట్రోల్ బంక్ లాంటి అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో అమ్మాయిలను ఇంప్రెస్ చేయడానికి బైక్ స్టంట్లు చేయడం సాహసం కాదు.. అది పచ్చి మూర్ఖత్వం! మీ ఒక్క క్షణపు షో కోసం అక్కడ ఉన్న అమాయకుల ప్రాణాలు బలి కావాలా!? గుర్తుంచుకోండి.. మీరు చేసే వీలింగ్స్ ఇంట్లో మీ కోసం ఎదురుచూసే తల్లిదండ్రుల కళ్లలో కన్నీటి ఫీలింగ్స్ మిగల్చకూడదు. బాధ్యతగా ఉండండి" అని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. క్షణికావేశంలో చేసే పనులతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని యువతకు సూచించారు. చూసి ఇద్దరు యువకులు బైక్‌పై వీలింగ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆ స్టంట్ వికటించి మరో బైక్ ను ఢీకొట్టారు. దీంతో అక్కడున్న వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, ఓ వ్యక్తి ఆ యువకుడిపై చేయి కూడా చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ వీడియోను పంచుకుంటూ సజ్జనార్ తనదైన శైలిలో స్పందించారు. "వినాశకాలే విపరీత బుద్ధి అని పెద్దలు ఊరికే అనలేదు. పెట్రోల్ బంక్ లాంటి అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో అమ్మాయిలను ఇంప్రెస్ చేయడానికి బైక్ స్టంట్లు చేయడం సాహసం కాదు.. అది పచ్చి మూర్ఖత్వం! మీ ఒక్క క్షణపు షో కోసం అక్కడ ఉన్న అమాయకుల ప్రాణాలు బలి కావాలా!? గుర్తుంచుకోండి.. మీరు చేసే వీలింగ్స్ ఇంట్లో మీ కోసం ఎదురుచూసే తల్లిదండ్రుల కళ్లలో కన్నీటి ఫీలింగ్స్ మిగల్చకూడదు. బాధ్యతగా ఉండండి" అని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. చూసి ఇద్దరు యువకులు బైక్‌పై వీలింగ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆ స్టంట్ వికటించి మరో బైక్ ను ఢీకొట్టారు. దీంతో అక్కడున్న వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, ఓ వ్యక్తి ఆ యువకుడిపై చేయి కూడా చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ వీడియోను పంచుకుంటూ సజ్జనార్ తనదైన శైలిలో స్పందించారు. "వినాశకాలే విపరీత బుద్ధి అని పెద్దలు ఊరికే అనలేదు. పెట్రోల్ బంక్ లాంటి అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో అమ్మాయిలను ఇంప్రెస్ చేయడానికి బైక్ స్టంట్లు చేయడం సాహసం కాదు.. అది పచ్చి మూర్ఖత్వం! మీ ఒక్క క్షణపు షో కోసం అక్కడ ఉన్న అమాయకుల ప్రాణాలు బలి కావాలా!? గుర్తుంచుకోండి.. మీరు చేసే వీలింగ్స్ ఇంట్లో మీ కోసం ఎదురుచూసే తల్లిదండ్రుల కళ్లలో కన్నీటి ఫీలింగ్స్ మిగల్చకూడదు. బాధ్యతగా ఉండండి" అని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఎందుకొచ్చింది -షర్మిల

పల్లె వెలుగు ఏప్రిల్ 28



ఇంధన సంక్షోభంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ షర్మిల రూ.500 డీజిల్ కోసం ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావించిన వైనం ఇది రైతును రక్షించే ప్రభుత్వమా, భక్షించే ప్రభుత్వమా అని ప్రశ్న మోదీకి తొత్తుగా ఉంటూ చంద్రబాబు బీజేపీ భజన చేస్తున్నారని విమర్శ వదంతులు నమ్మొద్దని చెప్పడం కాదు.. కళ్లు తెరవాలని చంద్రబాబుకు హితవు రాష్ట్రంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఏర్పడిందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రూ.500 డీజిల్ కోసం ఓ ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావిస్తూ, ఇది రైతులను రక్షించే ప్రభుత్వమా లేక భక్షించే ప్రభుత్వమా అని ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, ఇది వారి పాలిట శాపంగా పరిణమించిందని ఆమె విమర్శించారు. ఈ మేరకు ఆమె ఓ రైతు ఆక్రోశిస్తున్న ఓ వీడియో పంచుకున్నారు. "కూటమి పాపం.. ఆక్వా రైతన్న పాలిట శాపం. రాష్ట్రంలో ఇంధన సంక్షోభం రొయ్య రైతులకు అంతులేని కష్టం. కంటికి రెప్పలా చూసుకొనే రొయ్య పిల్లలను బ్రతికించేందుకు ఓ పెట్రోల్ బంకు దగ్గర రైతన్న పడిన ఆవేదన వర్ణనాతీతం. రూ. 500 డీజిల్ కోసం ఆ రైతు రోదించిన తీరు చూసి కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి. "అన్నా నాకు ఫ్యాన్ సీట్లు (ఏరేటర్) తిరగాలన్నా .. అప్పుచేసి రొయ్య పిల్ల వేశాను.. ఫ్యాన్ సీట్లు తిరగకపోతే నా రొయ్య పిల్ల చచ్చిపోద్ది అన్న" రైతన్న ఆవేదన వింటుంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? చంద్రబాబు గారి ఛాతిలో ఉన్నది గుండెనా? బండనా? ఇది రైతన్నను రక్షించే ప్రభుత్వమా? భక్షించే ప్రభుత్వమా ఇదేనా చంద్రబాబు గారి విజినరీ దీన్నే అంటారా అద్భుతమైన గుడ్ గవర్నెన్స్ రైతులతో కాళ్లు పట్టించుకున్న పాపం ఈ కూటమి ప్రభుత్వానికి తగలకపోదు. ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకొచ్చింది ఎన్డీయే పాలిత రాష్ట్రంలో ఇంధనం కోసం ప్రజల పడిగాపులా పెట్రోల్ బంకుల దగ్గర మల్లయుద్ధాలా రేషన్ విధానంలో పెట్రోల్, డీజిల్ పోయడమా? సరిపడేంత ఇంధనం ఉంటే దాదాపు 3 వేల బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఇవ్వాల్టికి ఎందుకున్నాయి ఇదేనా రాష్ట్ర ప్రజలపై కేంద్రానికున్న చిత్తశుద్ధి ఇందుకేనా పడి పడి మోదీజీకి మద్దతు ఇచ్చేది బంకుల దగ్గర జనాలు అవస్థలు పడుతుంటే, ప్రత్యక్షంగా అన్నీ రంగాలపై ఇంధన సంక్షోభం తీవ్ర పరిణామాలు చూపిస్తుంటే, ఇంకా బీజేపీ భజన చేయడానికి, మోదీగారి తొత్తుగా ఉండటానికి చంద్రబాబు గారు సిగ్గుపడాలి. చంద్రబాబు గారి విజినరీ దీన్నే అంటారా అద్భుతమైన గుడ్ గవర్నెన్స్ రైతులతో కాళ్లు పట్టించుకున్న పాపం ఈ కూటమి ప్రభుత్వానికి తగలకపోదు. ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకొచ్చింది ఎన్డీయే పాలిత రాష్ట్రంలో ఇంధనం కోసం ప్రజల పడిగాపులా పెట్రోల్ బంకుల దగ్గర మల్లయుద్ధాలా రేషన్ విధానంలో పెట్రోల్, డీజిల్ పోయడమా? సరిపడేంత ఇంధనం ఉంటే దాదాపు 3 వేల బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఇవ్వాల్టికి ఎందుకున్నాయి ఇదేనా రాష్ట్ర ప్రజలపై కేంద్రానికున్న చిత్తశుద్ధి ఇందుకేనా పడి పడి మోదీజీకి మద్దతు ఇచ్చేది బంకుల దగ్గర జనాలు అవస్థలు పడుతుంటే, ప్రత్యక్షంగా అన్నీ రంగాలపై ఇంధన సంక్షోభం తీవ్ర పరిణామాలు చూపిస్తుంటే, ఇంకా బీజేపీ భజన చేయడానికి, మోదీగారి తొత్తుగా ఉండటానికి చంద్రబాబు గారు సిగ్గుపడాలి. చంద్రబాబు గారి విజినరీ దీన్నే అంటారా అద్భుతమైన గుడ్ గవర్నెన్స్ రైతులతో కాళ్లు పట్టించుకున్న పాపం ఈ కూటమి ప్రభుత్వానికి తగలకపోదు. ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకొచ్చింది ఎన్డీయే పాలిత రాష్ట్రంలో ఇంధనం కోసం ప్రజల పడిగాపులా పెట్రోల్ బంకుల దగ్గర మల్లయుద్ధాలా రేషన్ విధానంలో పెట్రోల్, డీజిల్ పోయడమా? సరిపడేంత ఇంధనం ఉంటే దాదాపు 3 వేల బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఇవ్వాల్టికి ఎందుకున్నాయి ఇదేనా రాష్ట్ర ప్రజలపై కేంద్రానికున్న చిత్తశుద్ధి ఇందుకేనా పడి పడి మోదీజీకి మద్దతు ఇచ్చేది బంకుల దగ్గర జనాలు అవస్థలు పడుతుంటే, ప్రత్యక్షంగా అన్నీ రంగాలపై ఇంధన సంక్షోభం తీవ్ర పరిణామాలు చూపిస్తుంటే, ఇంకా బీజేపీ భజన చేయడానికి, మోదీగారి తొత్తుగా ఉండటానికి చంద్రబాబు గారు సిగ్గుపడాలి. రాష్ట్రంపై బీజేపీకి పట్టింపు లేదనడానికి ఇంధన సంక్షోభం ఒక నిదర్శనం. వదంతులు నమ్మొద్దని చెప్పే బదులు... ఇప్పటికైనా కళ్లు తెరవండి చంద్రబాబు గారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# పెట్రోల్, డీజిల్ కొరతపై నిరసనలకు పిలుపునిచ్చిన వైసీపీ

పల్లె వెలుగు ఏప్రిల్ 28



రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు చేపట్టిన వైసీపీ పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించారన్న జగన్ ఏ సమస్య వచ్చినా దాన్ని క్యాష్ చేసుకోవడం చంద్రబాబుకు అలవాటని విమర్శ(రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించారని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద శాంతియుత నిరసనలు చేపట్టనున్నట్టు పార్టీ నాయకత్వం తెలిపింది. ఈ క్రమంలో, పలుచోట్ల వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. మరోవైపు, 'ఎక్స్' వేదికగా స్పందించిన వైసీపీ అధినేత జగన్... ఇంధన సంక్షోభాన్ని 'ప్రభుత్వ ప్రేరేపిత కృత్రిమ కొరత'గా అభివర్ణించారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో లేని కొరత ఏపీలోనే ఎందుకుందని జగన్ ప్రశ్నించారు. డీలర్లు, కూటమి నేతలు కుమ్మక్కై నిల్వలు దాచిపెట్టి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు ఏ సమస్య వచ్చినా దానిని క్యాష్ చేసుకోవడం అలవాటని, గతంలో ఎరువులు, విత్తనాల విషయంలో జరిగినట్లే ఇప్పుడు ఇంధనం విషయంలోనూ జరుగుతోందని మండిపడ్డారు. రబీ కోతల సమయంలో యంత్రాలకు డీజిల్ అందక రైతులు, ఏరియేటర్లు నడవక ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయనే సాకుతో డీలర్లు స్టాక్ దాచిపెడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# హైదరాబాద్ నుంచి ముంబైకి హైస్పీడ్ రైలు

పల్లె వెలుగు ఏప్రిల్ 28

హైదరాబాద్–ముంబై హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ డీపీఆర్ పూర్తి గంటకు 330 కి.మీ. వేగంతో ప్రయాణం.. 3 గంటల్లోనే గమ్యం వికారాబాద్ వద్ద 4.6 కిలోమీటర్ల భారీ టన్నెల్ నిర్మాణం చెన్నై, బెంగళూరు కారిడార్లపైనా మంత్రి కోమటిరెడ్డి సమీక్ష తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ప్రయాణించే వారికి శుభవార్త. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ – పుణె – ముంబై హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) పనులు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు వేగవంతం కానున్నాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. తాజాగా అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ



హైస్పీడ్ రైలు అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి ముంబైకి కేవలం మూడు గంటలలోపే చేరుకోవచ్చని మంత్రి తెలిపారు. గంటకు గరిష్ఠంగా 330 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా ఈ రైళ్లను డిజైన్ చేశారు. మొత్తం 761 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్‌లో 12 స్టేషన్లు ఉంటాయని, అవసరాన్ని బట్టి ఎలివేటెడ్, అండర్‌గ్రౌండ్ మార్గాల్లో నిర్మాణం చేపడతామని వివరించారు. ముఖ్యంగా వికారాబాద్ సమీపంలో 4.6 కిలోమీటర్ల పొడవైన భారీ టన్నెల్ నిర్మించనుండటం ఈ ప్రాజెక్టులో ఒక ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కేవలం రవాణా సౌకర్యమే కాదని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఎకనామిక్ గ్రోత్ కారిడార్‌గా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలోనే హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు నగరాలకు ప్రతిపాదించిన ఇతర హైస్పీడ్ కారిడార్లపైనా మంత్రి చర్చించారు. అమరావతి మీదుగా వెళ్లే చెన్నై కారిడార్ విషయంలో ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. అలాగే మన్ననూర్, సోమశిల మీదుగా వెళ్లే బెంగళూరు కారిడార్ అలైన్‌మెంట్ ప్లాన్‌లను కూడా పరిశీలించారు. ఈ భారీ ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి కీలక విధాన నిర్ణయాలు తీసుకుంటామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పనిచేసి, ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

# హార్మూజ్ జలసంధిని తెరిచేందుకు మూడు షరతులు పెట్టిన ఇరాన్

పల్లె వెలుగు ఏప్రిల్ 28

యుద్ధాన్ని ముగించి, హార్మూజ్‌ను తెరిచేందుకు అమెరికాకు టెహ్రాన్ కొత్త ప్రతిపాదన నౌకా దిగ్బంధనం ఎత్తివేత, అణు చర్చల వాయిదా ప్రధాన డిమాండ్లు అణు చర్చల వాయిదాను వ్యతిరేకిస్తున్న ట్రంప్, ప్రతిపాదనపై అసంతృప్తిహార్మూజ్ మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించుకుని, యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరాన్ ముందుకు వచ్చింది. వ్యూహాత్మకంగా కీలకమైన హార్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, అయితే అందుకు తమ షరతులను అంగీకరించాలని అమెరికాకు ప్రతిపాదించింది. ఈ మేరకు ఒమన్, పాకిస్థాన్ వంటి మధ్యవర్తుల ద్వారా టెహ్రాన్ తన ప్రణాళికను పంపింది. అయితే, ఇరాన్ పెట్టిన షరతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ ప్రతిపాదన ఏంటి? ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి మధ్యవర్తిత్వ దేశాల ద్వారా అమెరికాకు మూడు షరతులతో కూడిన ప్రతిపాదనను పంపారు. వాటిలో ముఖ్యమైనవి: ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నౌకా దిగ్బంధనాన్ని పూర్తిగా ఎత్తివేయాలి, ఇరాన్ అణు కార్యక్రమంపై జరగాల్సిన చర్చలను వాయిదా వేయాలి. ఈ రెండు ప్రధాన షరతులకు అంగీకరిస్తే హార్మూజ్ జలసంధిని వాణిజ్యానికి తెరిచి, యుద్ధ వాతావరణానికి తెరదించుతామని ఇరాన్ తెలిపింది. అమెరికా ఎందుకు వ్యతిరేకిస్తోంది. ఇరాన్ అణ్వాయుధాలను సొంతం చేసుకోకుండా నిరోధించడమే తన ప్రధాన లక్ష్యమని ట్రంప్ మొదటి



నుంచి స్పష్టం చేస్తున్నారు. ఈ కారణంతోనే ఆయన యుద్ధానికి దిగారు. ఇప్పుడు ఇరాన్ ప్రతిపాదనలో అణు చర్చలను వాయిదా వేయాలన్న నిబంధన ఉండటమే ట్రంప్ అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనిపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా స్పందించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని మినహాయించి ఎలాంటి ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. “ఏ ఒప్పందం జరిగినా, అది ఇరాన్‌ను అణ్వాయుధం వైపు వెళ్లకుండా కచ్చితంగా నిరోధించేలా ఉండాలి“ అని ఆయన ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచంపై తీవ్ర ప్రభావం. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో ఉంది. అయితే, ప్రపంచ వాణిజ్యంలో ఐదో వంతు చమురు, గ్యాస్ రవాణా అయ్యే హార్మూజ్ జలసంధి మూసివేత ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ కారణంగా అమెరికాలో వాయిదా వేయాలన్న నిబంధన ఉండటమే ట్రంప్ అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనిపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా స్పందించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని మినహాయించి ఎలాంటి ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. “ఏ ఒప్పందం జరిగినా, అది ఇరాన్‌ను అణ్వాయుధం వైపు వెళ్లకుండా కచ్చితంగా నిరోధించేలా ఉండాలి“ అని ఆయన ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచంపై తీవ్ర ప్రభావం. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో ఉంది. అయితే, ప్రపంచ వాణిజ్యంలో ఐదో వంతు చమురు, గ్యాస్ రవాణా అయ్యే హార్మూజ్ జలసంధి మూసివేత ప్రపంచ ఆర్థిక వాయిదా వేయాలన్న నిబంధన ఉండటమే ట్రంప్ అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనిపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా స్పందించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని మినహాయించి ఎలాంటి ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. “ఏ ఒప్పందం జరిగినా, అది ఇరాన్‌ను అణ్వాయుధం వైపు వెళ్లకుండా కచ్చితంగా నిరోధించేలా ఉండాలి“ అని ఆయన ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచంపై తీవ్ర ప్రభావం. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో ఉంది. అయితే, ప్రపంచ వాణిజ్యంలో ఐదో వంతు చమురు, గ్యాస్ రవాణా అయ్యే హార్మూజ్ జలసంధి మూసివేత ప్రపంచ ఆర్థిక మధ్యంతర ఎన్నికల ముందు పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. ఇది ట్రంప్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచుతోంది. మరోవైపు, అమెరికా మిత్రదేశాలైన గల్ఫ్ దేశాలు కూడా తమ ఎగుమతుల కోసం ఇదే మార్గాన్ని ఉపయోగిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# మహానంది మండలంలో ఉరుములు, మెరుపులతో వర్షం



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలంలోని గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీగా వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన వడగాడ్పులతో సతమతమవుతున్న ప్రజలకు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం ఊరటనిచ్చింది. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే వేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



వరి,మొక్కజొన్న పంటల దిగుబడిని కల్లాల్లో, రోడ్ల వెంబడి ఆరబెట్టుకున్న రైతులు టార్పాలిన్ పట్టాలు కప్పుకొని భద్రపరుచుకున్నారు. ఈ అకాల వర్షాలతో భారీ నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పలు కాలనీలు చిత్తడిగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీ కాలువలు పొంగి పొర్లాయి.

# పెట్రోల్ కష్టాలు -బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు



పల్లె వెలుగు ఏప్రిల్ 28

రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరతతో వాహనదారుల ఇక్కట్లు పలు బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు, గంటల తరబడి క్యూలు ధరల పెంపు కోసమే కంపెనీలు కృత్రిమ కొరత అంటున్న డీలర్లు ఏపీ ప్రభావం, వదంతులే కారణమన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు వెలిశాయి. దీంతో సోమవారం ఉదయం నుంచి వాహనదారులు ఇంధనం కోసం బంకుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. హైదరాబాద్ సహా హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్ వంటి అనేక జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇంధనం ఉన్న కొద్ది బంకుల వద్ద వాహనాలు బారులు తీరాయి. కొన్నిచోట్ల టోకెన్లు ఇచ్చి పరిమితంగా పెట్రోల్ పంపిణీ చేయగా, మరికొన్ని చోట్ల ద్విచక్ర వాహనాలకు రూ.500, కార్లకు రూ.2000 చొప్పున కోటా విధించారు. వరి కోతల సీజన్ కావడంతో డీజిల్ కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ముందస్తుగా డబ్బులు చెల్లించినా ఆయిల్ కంపెనీలు సకాలంలో సరఫరా చేయడం లేదని పెట్రోల్ బంకుల డీలర్లు ఆరోపిస్తున్నారు. త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయనే ప్రచారంతో, ఎక్కువ లాభం కోసం కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని వారు విమర్శిస్తున్నారు. అయితే ఈ వాదనను రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది. రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, ఇది కేవలం తాత్కాలిక ఒత్తిడి మాత్రమేనని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కొరత కారణంగా సరిహద్దు జిల్లాలపై భారం పడటం, ధరలు పెరుగుతాయనే వదంతులతో ప్రజలు అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయడమే ఈ పరిస్థితికి కారణమని ఆయన వివరించారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో మాట్లాడామని, సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. సోమవారం సాయంత్రానికి పెండింగ్‌లో ఉన్న ఇండెంట్లు క్లియర్ చేయాలని సూచించినట్లు చెప్పారు. మంగళవారం నాటికి పరిస్థితి చక్కబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఇంధనాన్ని నిల్వ చేసినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# మహారాష్ట్రలో పట్టాలు తప్పిన వందే భారత్ రైలు

పల్లె వెలుగు ఏప్రిల్ 28



పుణే వద్ద పట్టాలు తప్పిన ముంబై–షోలాపూర్ వందేభారత్ ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి స్టేషన్ వద్ద డైమండ్ క్రాసింగ్ వద్ద జరిగిన ఘటన ప్రయాణికులను మరో రైలుకు తరలించేందుకు ఏర్పాట్లు ఇలాంటి క్రాసింగ్‌లను భర్తీ చేస్తామన్న రైల్వే అధికారులు ముంబై నుంచి షోలాపూర్ వెళుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పుణే సమీపంలో పట్టాలు తప్పింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. సెంట్రల్ రైల్వే చీఫ్ పీఆర్ఓ డాక్టర్ స్వప్నిల్ నీలా తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం సాయంత్రం 7:30 గంటల సమయంలో రైలు పుణే స్టేషన్‌లోకి ప్రవేశిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్లాట్‌ఫాంకు సమీపంలోని డైమండ్ క్రాసింగ్ వద్ద రైలు నాలుగో కోచ్‌కు చెందిన ఒక ట్రాలీ (చక్రాల భాగం) పట్టాలు తప్పింది. రైలు ఒక ట్రాక్ పై నుంచి మరో ట్రాక్ కు మారే మార్గాన్ని'డైమండ్ క్రాసింగ్' అంటారు. పుణే స్టేషన్ యార్డు ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఈ డైమండ్ క్రాసింగ్‌ను అప్‌గ్రేడ్ చేయాలని ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశామని స్వప్నిల్ నీలా వివరించారు. “ప్రయాణికులను మరో రైలుకు మార్చే ఏర్పాట్లు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న ఇలాంటి పాతతరం నాన్–స్టాండర్డ్ డైమండ్ క్రాసింగ్‌లన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో భర్తీ చేస్తాం“ అని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే, పట్టాలు తప్పిన కోచ్‌లోని ప్రయాణికులు తమ లగేజీతో కిందకు దిగి ప్లాట్‌ఫాం వైపు నడుచుకుంటూ వెళ్లారు. రైల్వే అధికారులు వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు మరో రైలును ఏర్పాటు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ ఘటనతో మహారాష్ట్రలో నడుస్తున్న వందే భారత్ సర్వీసులపై స్వల్ప ప్రభావం పడే అవకాశం ఉంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com